05 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 185 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com


velthuru Newspaper



పంచాయితీ రిజర్వేషన్లపై

## జోక్యం చేసుకోం

- పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ



## నేవీ డే సందర్భంగా మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 4 వెలుతురు :**
భారత నేవీ డే సందర్భంగా ప్రధాని మోడీ నావికాదళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ' భారత నావికాదళంలోని సిబ్బంది అందరికి నావికాదళ దినోత్సవ శుభాకాంక్షలు. మన నావికాదళం అసాధారణ ధైర్యం, దృఢ సంకల్పానికి పర్యాయపదం. వారు మన తీరాలను కాపాడుతారు. మన సముద్ర ప్రయోజనాలను కాపాడుతారు. ఇటీవలి సంవత్సరాలలో, మన నావికాదళం స్వావలంబన, ఆధునీకరణపై దృష్టి పెట్టింది. ఇది మన భద్రతను మెరుగుపరిచింది.' అని పోస్టులో పేర్కొన్నారు.



# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

### ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి



**ఆదిలాబాద్,డిసెంబరు4 వెలుతురు:**
ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్ల



తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా



## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

## పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

తద్వారా స్థానికులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

ప్రజల కష్టాలు తెలిసన వ్యక్తి సిఎం రేవంత్

ఆదిలాబాద్ పర్యనటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్, డిసెంబరు4 వెలుతురు:**
మినీ కాశ్మీర్ గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి



సర్ ప్రక్రియ కోసం

## అదనపు సిబ్బంది

### రాష్ట్రాలకు సుప్రీం కీలక సూచన

**న్యూఢిల్లీ,డిసెంబర్4( వెలుతురు):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి

## హెల్త్ సెక్యూరిటీ బిల్లు

### లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

**న్యూఢిల్లీ,డిసెంబరు4( వెలుతురు):**
లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి



## రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఏఐ

2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్

వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం

క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్

నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబరు4 వెలుతురు:**
రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి



తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం..



## బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు

బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి

రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 4 వెలుతురు :**
హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు






## ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

- రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం
- పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం ప్రక్రియ మొదలు
- చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపిబీ సమావేశం
- వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్

# గుర్తింపు కోసం నేను పనిచేయను..

ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.

నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత

ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు

చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్





**చిత్తూరు,డిసెంబరు4 వెలుతురు:**
గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్ మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ

## నాణానికి రెండో వైపు చూడాలి

- చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి
- వ్యవసాయాన్ని దండగలా మార్చారు
- మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి
- మా హయాంలో రైతులకు ఉచిత బీమా అమలు
- అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పుడో మాట..ఇప్పుడో మాట
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్

**అమరావతి,డిసెంబర్ 4 వెలుతురు:**
నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ



వెలుతురు

## పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

కృష్ణారావు చెప్పారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు.పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. గతంలో పాలించిన కేసీఆర్ పుణ్యమా అని ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందన్నారు. రూ. 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల చేస్తే.. దానికి ప్రతి నెల ప్రజా ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.. ఇవాళ ఆదిలాబాద్ లో రూ. 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆదిలాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు పునాదిరాయి వేసుకున్నాం అని జూపల్లి వివరించారు. ఆదిలాబాద్ లో ఏయిర్ పోర్ట్ ఏర్పాటుకు 700 ఎకరాల భూసేకరణ కోసం సీయం ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. రానున్న రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. చనాక- కొరాట బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయుడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పదేండ్లలో ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయింది. చనాక -కొరాట బ్యారేజ్ పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటనష్టం ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పంటనష్టం ఇస్తుంది. మిగిలిన రైతులకు నివేదిక ఆధారంగా పంటనష్టం చెల్లిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయోదోచ్చో.. రెండేళ్లలో చేసి చూపించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ ? నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకోవడానికి, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తెలంగాణ రైజింగ్ ? 2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రపంచ స్థాయిలో రాష్ట్రం అగ్రగామిగా ఉండేందుకు లక్ష్యాలను నిర్దేశిరచనున్నాం. క్రీడలు, పర్యాటకం, వాణిజ్యం, పరిశ్రమలు, ప్రకృతి వ్యవసాయం ఇవన్నీ కూడా రాష్ట్ర పాలసీలో భాగంగా ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

**హైదరాబాద్,డిసెంబర్ 4 వెలుతురు:**

తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. ఃూగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళు లర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్...

**న్యూఢిల్లీ,డిసెంబరు4( వెలుతురు):**

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆదిలాబాద్‌కు వరాల జల్లు

ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు.

ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల




ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

## నాణానికి రెండో వైపు చూడాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసినట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌ఫుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్ఐఎన్ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్ధాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్‘ అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ-క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస్‌వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం ఒక డీఏ మాత్రమే ఇచ్చారు. ఒక డీఏ కూడా వాయిదాల్లో ఇస్తారంట. రిటైర్డ్ అయ్యాక ఎరియర్స్ ఇస్తామన్నది బాబు ప్రభుత్వమే. ఎన్నికల్లో ఇచ్చిన పీఆర్సీ హామీ ఇప్పటికీ లేదని అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. పీఆర్సీ ఛైర్మన్ కూడా లేదు. జీతాలు పెరగొద్దని పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించలేదు. పీఆర్సీ లేదు.. ఐఆర్ లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.31 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

అమరావతి,డిసెంబరు4 : ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాల పరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర పక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల పక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు పక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి‘ అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లిబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## గుర్తింపు కోసం నేను పనిచేయను..

అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడు తాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గోంతు లేని వారికి మనం గోంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం. అది కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం అధికారికంలో ఉంటుంది. గత ఇరవై సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఎర్రచందనం తరలించి సోమ్ము చేసుకున్నారు. 2008 నుండి రాజకీయాల్లో ఉన్నాను.. చంద్రబాబు లాంటి వారిని కుప్పం రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ కూడా ధైర్యాన్ని కోల్పోకుడదు.. ప్రజలు అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొవాలి. కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరుతాయి. జనసేన కార్యకర్తలకు పరిపాలన పరంగా అనుభవం లేకపోవచ్చు కాని సమాజం కోసం కసిగా పనిచేస్తారు. పార్టీ పరంగా ప్రతి నియోజకవర్గంలో ఓ కమిటి ఎర్పాటు చేస్తాం' అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం‘అని పవన్ అన్నారు.చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు,పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్లారు.

## సర్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బంది

గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## హెల్త్ సెక్యూరిటీ బిల్లు

ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

హైదరాబాద్,డిసెంబరు4 :పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్‌ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ



యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.

## సుష్మాస్వరాజ్ భర్త కౌశల్ కన్నుమూత



**న్యూఢిల్లీ,డిసెంబరు4( వెలుతురు):**

దివంగత సుష్మస్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ కన్నుమూశారు. మిజోరం మాజీ గవర్నర్, భాజపా దివంగత నేత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ (73).. అనారోగ్య కారణాలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమార్తె బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు.1952 జులై 12న హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో జన్మించిన స్వరాజ్ కౌశల్.. 37 ఏళ్ల వయసులోనే (1990లో) మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన భార్య సుష్మా స్వరాజ్.. దిల్లీ ముఖ్యమంత్రిగా, భారత విదేశాంగమంత్రిగా సేవలందించారు. 2019 ఆగస్టు 6న ఆమె మరణించారు.

# భారత్ క్వాంటం శక్తి వైపు -నితి ఆయోగ్ రోడ్‌మ్యాప్ విడుదల

**న్యూఢిల్లీ, వెలుతురు డిసెంబర్ 04:**

భారతదేశాన్ని ప్రముఖ 'క్వాంటం పవర్డ్ ఎకానమీ'గా మలచేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను నితి ఆయోగ్‌కి చెందిన ఫ్రంట్‌యర్ టెక్ హబ్ ఈ రోజు విడుదల చేసింది. ఈ రోడ్‌మ్యాప్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లూ భట్టి విక్రమార్క, తెలంగాణ ఐటీ మంత్రి శ్రీ దామోదర శ్రీధర్‌బాబు, నితి ఆయోగ్ సభ్యుడు డా. వి.కె. సరస్వత్, నితి ఆయోగ్ సీఈఓ శ్రీ బి.వీ.ఆర్. సుబ్రహ్మణ్యం, నితి ఆయోగ్ డిస్టింగ్విష్డ్ ఫెలో శ్రీమతి దేబ్జానీ ఘోష్ తదితర ప్రముఖులు ఆవిష్కరించారు. క్వాంటం సాంకేతికతలు ప్రపంచాన్ని మార్చే విప్లవాత్మక శక్తిగా అవతరిస్తున్నాయి. ఆరోగ్యం, ఫైనాన్స్, లోజిస్టిక్స్, పదార్థ శాస్త్రం, శక్తి రంగం నుండి జాతీయ భద్రత వరకు ఎ అనేక రంగాలలో క్వాంటం మార్పులు తెచ్చే సామర్థ్యాన్ని కలిగివున్నాయి. ఈ అవకాశాన్ని ఇప్పుడు వినియోగించే దేశాలే రేపటి ప్రపంచ ఆవిష్కరణల దిశను నిర్ణయిస్తాయి. భారతదేశానికి ఇది సాధారణ సాంకేతిక అవకాశం మాత్రమే కాదు.. ప్రపంచ పటంలో ముందుండే అవకాశం. ఇతర దేశాలు ప్రమాణాలు వేసిన తర్వాత వెళ్లే దారికాదు ఎ కొత్త యుగానికి భారతదేశమే రూపం దిద్దే సమయం ఇది. భద్రమైన డిజిటల్ వేదికలు, పురోగతికి దారితీసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, అధునాతన పదార్థాలు.. ఇవన్నీ క్వాంటం పునాదిపైనే నిర్మితమవుతున్నాయి. ఈ దిశగా జాతీయ క్వాంటం మిషన్ ఆధారంగా ముందుకు సాగేందుకు స్పష్టమైన ప్రణాళికను, భారత స్థాయి, బలాలు – లోపాలను విశ్లేషిస్తూ, పరిశోధన – ఆవిష్కరణ, స్టార్టప్‌లు, పెట్టుబడులు, ప్రతిభాభివృద్ధి తదితర అంశాలలో వేగం పెంచే చర్యలను రోడ్‌మ్యాప్ సూచించింది. ప్రభుత్వాలు – శాస్త్రవేత్తలు – పరిశ్రమలు – పెట్టుబడిదారులు – రాష్ట్రాల సమిష్టి అంకితభావంతోనే క్వాంటం ఆర్థిక వ్యవస్థను నిర్మించవచ్చని స్పష్టం చేసింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

### - గవర్నర్ కు డబ్ల్యూజేఐ వినతి





**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 04:**

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్య), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లో గవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ ద్రుష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

# అదిలాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రతిపాదనలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సన్మానించిన ఎంపి గెడ్డం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్






**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 04:**

1. అదిలాబాద్ జిల్లాకు ఎయిర్‌పోర్ట్ అవసరం . పీఎం మరియు సిఎం ఎన్నో దశాబ్దాల ఈ కలని నిజం చేశారు . ఈ వేదిక పైనుంచే మనకు ఈ హామీని ఇచ్చి నెరపవేర్చారు
2. అదిలాబాద్ కు నేను అడిగిన వెంటనే , 200 కోట్ల తో యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేసినందుకు విద్యార్థుల తరపున , తల్లి-తండ్రుల తరపున ధన్యవాదాలు . అదే విధంగా ఆదిలాబాద్ విధ్యార్థుల కళ " యూనివర్సిటీ ని సైతం మంజూరు చేయాలని కోరుతున్నాను .
3. పొలంబాటు స్కీమ్‌ను కింద రూ. 40 కోట్లు మంజూరు చేయమని వేడుకుంటున్నాను.
4. అదిలాబాద్ జిల్లాలో పెద్ద పరిశ్రమలు లేక ప్రజలు ఉద్యోగ అవకాశాల కోసం ఇబ్బంది పడుతున్నారు. సీసీఐ తిరిగి ప్రారంభం కోసం మీరు ప్రత్యేక శ్రద్ద చూపి ,జోక్యం చేసుకుని వెంటనే సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని విన్నపం చేస్తున్నాను.
5. మన నియోజకవర్గంలో 36 బీసీ సంఘాల్లో 26 బిసి సంఘాల నిర్మాణం లో ఉన్నాయి. మిగిలిన 10 సంఘాల భవనాలు కూడా మంజూరు చేసి, నిర్మాణం లో ఉన్న బిసి భవనాల నిర్మాణాలకి నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను.
6. కొర్టా - చనక ప్రాజెక్ట్‌లో పంపింగ్ హౌస్, మెయిన్ కాలువలు పూర్తయ్యాయి. కానీ డిస్ట్రిబ్యూషన్ ఛానెల్స్ కోసం భూసేకరణ, నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని తొందరగా పూర్తి చేసేందుకు నిధులు మంజూరు





చేయాలని కోరుతున్నాను.

7. అలాగే జొన్న కొనుగోలు మరియు రంగు మారిన అయిన సోయాబీన్ కొనుగోలు విషయంలో రైతులకు హామీ ఇవ్వాలని మనవి.
8. 20 ఏళ్ల క్రితం తెగిపోయిన పెండల్‌వాడ ట్యాంక్ మరమత్తులకు నొచుకోలేధు .. ఇది రైతులకు మాత్రమే కాదు, 500కి పైగా మత్స్యకారుల కుటుంబాలకు జీవనాధారం. వెంటనే మరమ్మతులకు నిధులు మంజూరు చేయమని కోరుతున్నాను.
9. ఎంతో చరిత్ర కలిగిన జైనాద్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి, సదలపూర్ బైరవదేవా ఆలయానికి అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని ఆశిస్తున్నాను.
10. ఆదిలాబాద్ పట్టణం లో , కొమురం భీం కాలనీలో 20 ఏళ్ళకు పైగా నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని, అలాగే వీకర్ సెక్షన్‌కు చెందిన జర్నలిస్టులకు ఇళ్లు కట్టుకునే హౌసింగ్ సైట్లు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను.
11. ఇటీవల గ్రామాలు అదిలాబాద్ మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి. ఈ విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్‌ను మంజూరు చేయాలని కొరుతున్నాను.
12. నియోజకవర్గంలో సుమారు 5000 మంది ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి .
13. అదనంగా 1500 ఇళ్లు ఇందిరమ్మ ఇల్లు పథకంలో మంజూరు చేస్తే ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుంది.
14. రిమ్స్ డాక్టర్స్ కొరత మొదలైన మొత్తం 33 ప్రతిపాదనలు ఇచ్చారు .

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

### - హైదరాబాద్ విమానం అహ్మదాబాద్‌కు మళ్లింపు

**హైదరాబాద్,డిసెంబరు4( వెలుతురు):**

షార్జా నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని అత్యవసరంగా అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఈ సంఘటన ప్రయాణికులలో, విమానాశ్రయ అధికారులలో కలకలం సృష్టించింది. ఇండిగో విమానానికి సంబంధించిన అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందింది. విమానంలో మానవ ఐఈడీ ఉన్నట్లుగా ఈ మెయిల్ ద్వారా బెదిరించినట్లు తెలిసింది. బెదిరింపు రాగానే అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, విమానాన్ని దాని గమ్యస్థానం హైదరాబాద్‌కు కాకుండా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్ళించారు. అహ్మదాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే, ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. అనంతరం భద్రతా సిబ్బంది బాంబు స్క్వాడ్‌తో కలిసి



విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇది రెండవసారి. గతంలో, కువైట్ నుండి హైదరాబాద్‌కు రావాల్సిన మరో విమానానికి బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో, ఆ విమానం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అప్పుడు కూడా ప్రయాణికులను దించి, బాంబు డిస్పోజల్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి.

# సంపాదకీయం.. సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఏపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి



అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

## కాకినాడలో గంజాయి దందా

**- ఇటీవలి కేసులతో ప్రజల్లో ఆందోళన**



**కాకినాడ,డిసెంబర్4( వెలుతురు):**
కాకినాడలో గంజాయి కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. 2023 ఆగస్టు 16న గంజాయి మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో హల్‌చల్ చేశారు. ఒపి లేకుండా వైద్యం ఎందుకు చేయరంటూ సిబ్బందిపై దాడి చేశారు. అవుట్ పోస్ట్ పోలీసులు వారిని అదుపు చేసే ప్రయత్నం చేసినా ఆగలేదు. చివరికి సోదా చేయగా వారి వద్ద కత్తులు, గంజాయి బయటపడడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ ఏడాది జూన్‌లో పెద్దాపురంలో జరిగిన మరిడమ్మ జాతరలో గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. జాతర సందర్భంగా డ్యాన్స్ ప్రోగ్రాంను నిర్వహించగా అక్కడికి వచ్చిన కొందరు గంజాయి, మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరుగ్రూపులూ రక్తం కారేలా కొట్టుకున్నాయి. పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో 41 గంజాయి కేసులు నమోదయ్యాయని జిల్లా పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా చేసే వారిని, కొనుగోలు చేసేవారిని, మధ్యవర్తులను గుర్తించి 140 మందిని అరెస్టు చేశామని చెప్పారు వీరి నుంచి 34 వాహనాలను సీజ్ చేశామని, సుమారు రూ.1.25 కోట్ల విలువైన 2,163 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 2022 నుంచి జిల్లాలో 21 పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడ్డ సుమారు రూ.4 కోట్ల విలువైన గంజాయిని ఇటీవల ఎస్పి జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు ధ్వరసం చేశారు. 8,274.45 కిలోల డ్రై గంజాయి, 555 గ్రాముల లిక్విడ్ గంజాయి, 15 ఎండిఎంఎ మాత్రలను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ నిర్వీర్యం చేసింది. ఈ ఏడాది నమోదైన కేసుల్లో కొన్ని .. ఈ ఏడాది జూన్‌లో కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ÷ఎలైలో కాకినాడ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేజీల గంజాయిని విక్రయించేందుకు వీలుగా చిన్నచిన్న పొట్లాలు చుడుతుండగా పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసికోర్టుకు తరలించారు. సెప్టెంబర్ ఆరున తుని పట్టణం సీతారామపురం జంక్షన్ వద్ద అప్పుడే బస్సు దిగి అనుమానాస్పదంగా సంచరిస్తున్న కాకినాడకు చెందిన మీసాల షణ్ముఖ, జగడం చైతన్య సిద్దార్థ, జగన్నాథం, పెద్దిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని సోదా చేయగా గంజాయి బయటపడింది.

## పవన్ వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం**



**ధర్మవరం, డిసెంబర్ 4( వెలుతురు):**
రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ మాటలను వక్రీకరించి ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిదికాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు రెండు తెలుగురాష్ట్రాలు సమానమే అన్నారు. ఆయన ఎప్పుడూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధిని కోరుకుంటారన్నారు. కోనసీమ ఎప్పుడూ పచ్చదనంతో ఉండేది, ఈ పచ్చదనం గురించి ఆంధ్ర, తెలంగాణ ప్రజలు చర్చించుకునే వారు అన్నారే కానీ ఎక్కడా తెలంగాణ ప్రజల వల్ల అన్యాయం జరిగిందని అనలేదన్నారు. దీనిని వక్రీకరించడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా పేర్నినాని లాంటి వాళ్లు తిన్నింటి వాసాలు లెక్కపెడతారని గ్రహించిన ఆంధ్ర ప్రజలు ఆయనకు, ఆయన పార్టీకి గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జ్ఞానోదయం కాలేదని మండిపడ్డారు. త్వరలో వైసీపీకి గోరీ కట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు

## సాధారణ స్థితికి చేరుకుంటున్నాం

**- విమానాల అంతరాయాన్ని సరిదిద్దుతున్నాం**
**- ఇండిగో విమానయాన సంస్థ తాజా ప్రకటన**



**న్యూఢిల్లీ,డిసెంబర్4( వెలుతురు):**
దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ప్రయాణ సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతున్నది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. నవంబర్‌లో ఏకంగా 1,232 సర్వీసులను రద్దు చేసినట్లు డీజీసీఏ ప్రకటించింది. అంతేకాదు, కేవలం గడిచిన రెండు రోజుల వ్యవధిలోనే వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది. ఢిల్లీ, ముంబై,హైదరాబాద్ సహా ఇతర పట్టణాలకు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో సంక్షోభం తలెత్తింది. మరోవైపు విమానాల రద్దు, ఆలస్యంపై ఇండిగో సంస్థ స్పందించింది. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించ నున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఈ మేరకు గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసింది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఏకంగా 250 నుంచి 300 విమానాలను సంస్థ రద్దు చేసింది. ఈ కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో సంక్షోభం ఏర్పడింది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారు. ఎయిర్‌పోర్ట్స్ వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. విమానాలు రద్దు కావడంతో ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది. అదే సమయంలో తాజా పరిస్థితిపై ప్రయాణికులు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దఅశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ట్యాగ్ చేస్తూ పలువురు నెటిజన్లు ఎక్స్ వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 7 గంటలకు పైగా చిక్కుకుపోయిన ఓ ప్రయాణికుడు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తీవ్ర గందరగోళం తలెత్తినట్లు ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు 12 గంటలకు పైగా ఎటువంటి కన్ఫర్మేషన్ లేకుండా పడిగాపులు పడుతున్నారని, ఇండిగో సిబ్బంది అబద్దాలు చెబుతూ జలగల్లా పీడిస్తున్నారని విమర్శించారు. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ పనితీరును డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) బుధవారం ప్రశ్నించింది. నవంబర్‌లో 1,232 విమానాలు రద్దవడంతోపాటు విమానాల రాకపోకల సమయాల్లో జాప్యం జరిగింది. ఈ పరిస్థితిపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీసీఏ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి ఇండిగోతో కలిసి మదింపు చేస్తున్నట్లు తెలిపింది.

## చురుకుగా జైషే ఉగ్రవాద కూటమి

**- జోరుగా మహిళల రిక్రూట్‌మెంట్**
**- 500లకే గంటపాటు శిక్షణ**



**ఇస్లామాబాద్,డిసెంబర్4( వెలుతురు):**
పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఏర్పాటు చేసిన ఉగ్రవాద గ్రూప్ చురుకుగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దీనికి మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆ సంస్థ ప్రకటించుకుంది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. 'జమాతుల్-ముమినాత్'పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించి నట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానస్థిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, పలు నివేదికల ప్రకారం.. జమాతుల్-ముమినాత్ కోసం నియామక డ్రైవ్ ఈ ఏడాది అక్టోబర్ 8న జైషే ప్రధాన కార్యాలయం మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీలో ప్రారంభమైంది. ఈ డ్రైవ్‌లో భాగంగా పాక్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి నుంచి మహిళలను ఉగ్రవాద సంస్థలోకి చేర్చుకున్నారు. ఈ సంస్థ రూ.500 ఫీజుతో 40 నిమిషాలు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ.. మహిళల్ని ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.

## ఘనంగా కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర

**కోనసీమ,డిసెంబర్ 4 ( వెలుతురు):**



ఆలమూరు మండలంలోని చెము డులంక గ్రామ దేవత కనకమహాలక్ష్మి అమ్మ వారి జాతర మహో త్సవం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గరగ నృత్యాలు, వివిధ రకాల శక్తి వేషధారణలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య సాగే జాతర మహోత్సవంకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జాతీయ రహదారిని ఆనుకొని ఈ ఉత్సవాలు జరగనున్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే జాతర సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ అలంకరణతో ఆలయ కమిటీ వారు తీర్చిదిద్దారు. గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, నేతలు నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, గుండుమల్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయుకు వస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తున్నట్లు ప్రకటించాలి.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 04:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 7న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అనేకమంది విద్యార్థులు యువత ఉద్యమించారని అందర్నీ మోసం చేసిన విధంగానే తెలంగాణ ఉద్యమకారులను మోసం చేస్తే సహించేది లేదన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోలేదని కేవలం వారి కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిందని ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి కేవలం వాళ్ల సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ మిగతా వారినందరిని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకులు గూడూరు భాస్కర్ ఉన్నారు.

## రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొణిసేటి రోశయ్య అవార్డును అందుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత నేత హనుమంతరావు



**బషీర్ బాగ్ వెలుతురు 4 డిసెంబర్:**
భాషా సంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మరియు కొణిసేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున రవీంద్రభారతిలో జరిగిన, కొనిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు కి, కౌన్సిల్ స్పీకర్లు గుత్తా సుఖేందర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా కొనిజేటి రోశయ్య అవార్డును ప్రధానం చేసి, వి హనుమంతరావు ని సన్మానించడం జరిగింది. అంబర్పేట్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు బయలుదేరి వెళ్లారుమాజీ కార్పొరేటర్ పి. నారాయణస్వామి, జె. సత్తిబాబు, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్ , వేణుగోపాల్ యాదవ్, జగన్నాథం, కోటం అనిల్, జమీర్ భాయ్, లక్ష్మణ్, జహంగీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లూరి రామ్మూర్తి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 04:**
ప్రముఖ సామాజిక సేవకుడు వల్లూరు రామ్మూర్తి 91వ జన్మదినం అంగరంగ వైభవంగా జరిగిందిఈ కార్యక్రమం నల్లకుంట లోని శ్రీధర్ ప్లాజాలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీధర్ ప్లాజా అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ కార్యదర్శి మరియు ఇతర సభ్యులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వల్లూరు రామ్మూర్తి నుండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరి శుభాకాంక్షలు తెలిపారు శ్రీధర్ ప్లాజా అపార్ట్మెంట్ అధ్యక్షులు తిరుమలరావు మాట్లాడుతూ వల్లూరు రామ్మూర్తి అ సామాన్యమైన వ్యక్తి నిరుపేదలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి అలాంటి వ్యక్తి ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రముఖ సాయితీవేత విమర్శకులు అపార్ట్మెంట్ కార్యదర్శి శ్రీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ పాతతరం మనిషి సమాజ సేవకుడు కలలను పోషించే వ్యక్తిత్వం కలిగిన మనిషి నిరాడంబరలు పూర్వం గుంటూరు జిల్లాలో జిల్లాళ్ళ మూడి అమ్మ భక్తుడైన రామ్మూర్తి నిత్య అన్నదానం కార్యక్రమం నిరంతరం కొనసాగించే వ్యక్తి రామ్మూర్తి అంతేకాకుండా వీరు వధాన్యాలు వీరు జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషం ఈ లాంటి జన్మదిన ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ దేవదేవుని కోరుకుంటున్నామని రామ్మూర్తి కి రామకృష్ణ చంద్రమౌళి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పి బడే సాబ్, సీ యన్ రావు, ఎం వి ఎస్ అయ్యంగారు, డి రామారావు, టి రామ్మోహన్రావు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి డిసెంబర్ 4 వెలుతురు:** నిబద్ధత, సౌమ్యత, ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన అజాత శత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం రోశయ్య వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాధారణ జీవనం, ఉన్నత ఆచరణతో రాష్ట్ర రాజకీయాలకు నాణ్యత తీసుకువచ్చిన రోశయ్య ఆర్థిక క్రమశిక్షణ, ప్రజాహిత నిర్ణయాలు, నైతిక పాలనకు ప్రతీక అని ఆయన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, పార్టీ పట్ల చూపిన అంకితభావం ఈ తరానికి కూడా మార్గదర్శకమే అన్నారు. నేడు ఆయనను స్మరించుకుంటూ, ప్రజాసేవ, బాధ్యతాయుత పాలన, నైతిక రాజకీయాలు అనే ఆయన చూపిన మార్గంలో కట్టుబడి ముందుకు సాగుతున్నాం అని అన్నారు.

# ఈ నెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు .



**బషీర్ బాగ్ వెలుతురు 4 డిసెంబర్ :**
బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే.ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో.ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను జాజుల ఆవిష్కరించారు. సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని జాజుల మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో.బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం అన్నారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదు బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందన్నారు. బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని.వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని.ఈనెల 15వ తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి తెలంగాణ నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని కోరారు. 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు

# గర్భిణీలు, బాలింతలకు నిరంతరం వైద్య సేవలు అందాలి

- వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు ఇప్పించాలని వంద శాతం టీకాలు పూర్తి చేయాలని కోరారు.
- నాన్ కమ్యూనికేబుల్ (దీర్ఘకాలిక )వ్యాధులను అరికట్టేందుకు కార్యచరణ ప్రకారం సేవలు అందించాలని కోరారు.
- ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రజారోగ్యంపై అవగాహన కల్పించాలి
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో సి- సెక్షన్ డెలివరీ చేసిన వివరాలు ఆడిట్ చేయాలి
- ఏఎన్సి రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలి
- డాక్టర్ వెంకటి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి











హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 04:
గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది చైతన్యపర్చాలని కోరారు.దగురువారం యశోద, ఆస్పత్రి సికింద్రాబాద్ సమావేశ మందిరంలో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్ పి హెచ్ ఓ లు, వైద్య అధికారులు, సూపర్వైజర్స్ సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించారు. ప్రతి యూపీహెచ్సీల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలని, ప్రభుత్వ లక్ష్యాలను ఆస్పత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్ట్రేషన్, ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ లో ఆశా, ఏ ఎన్ ఎం ల పాత్ర ప్రముఖంగా ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమాల నిర్వహణకు వచ్చే సంవత్సరం కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలన్నారు. అసంక్రమిత ఎన్ సి డి ద్వారా డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్,బ్రెస్ట్ కాన్సర్, లపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యచరణ చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని , డా.శ్రీధర్,జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ,డా. శ్రీకళ, డా.ఆశ్రిత రెడ్డి,డా. శ్రీలక్ష్మి సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్,మాస్ మీడియా అధికారి, జె.రాములు, జిల్లాలోని UPHC వైద్యులు, సూపర్వైజర్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

## మంచాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఏర్పుల మానస వినయ్

- సర్పంచ్ ఎన్నికల్లో మంచాల గ్రామ ప్రజలు గెలిపిస్తే సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల మానస వినయ్



**మంచాల వెలుతురు డిసెంబర్ 04:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినఏర్పుల మానస వినయ్ ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ దతెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటుంది అన్నారు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేస్తూ నాగెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతాను అన్నారు మంచాల గ్రామ ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ ఎన్నికలోనన్ను సర్పంచ్ గా గెలిపిస్తే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో మంచాల గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా మౌలిక వసతులు కల్పించి గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తాను అని ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఎద్మ నరేందర్ రెడ్డి మంచాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ 3వ వార్డ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొడిగె రమాదేవి రవీందర్ గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు డిసెంబర్ 04:**








మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ గ్రామం 3వ వార్డ్ అభ్యర్థిగా బొడిగె రమాదేవి రవీందర్ గౌడ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు....

# చలాన్లపై రాయితీ వార్తల ప్రచారం

**- అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం**

**హైదరాబాద్,డిసెంబరు4( వెలుతురు):**
ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

## కేటీఆర్ కుత్బుల్లాపూర్ పర్యటనలో అపశృతి



కుత్బుల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 4: కుత్బుల్లాపూర్ కేటీర్ పర్యటన లో భాగంగా విడియో తీస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిన ఆజ్ తక్ చానెల్ కెమెరామెన్ దామోదర్,గమనించిన పోలీసులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ దామోదర్ మృతి చెందారు మృతదేహం గాంధీ మార్చురికి తరలించారు.

## మతసామరస్యానికి ప్రతీకగా షారోన్ ప్రార్థన మందిరం నిలవాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 4:**
జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లో పాస్టర్ రేవా.చిట్టిబాబు (జాన్ క్రీస్తుదాసు) అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షారోన్ మహిమ మందిరం ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసారస్యానికి ప్రతీకగా షారోన్ ప్రార్థన మందిరం నిలవాలన్నారు. యేసుప్రభు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ అధ్యక్షులు రేవా. డా. జే. శామ్యూల్ కిరణ్, ఉపాధ్యక్షులు పి.జాన్ దేవదాస్, సెక్రటరీ రేవా.సి. ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు డి. సుధాకర్, ఆగమన రావు, రవికిరణ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా నామినే షన్ దాఖలు చేసిన కట్ట శిరీష అనిల్ కుమార్



**వెలుతురు, కల్వకుర్తి డిసెంబర్ 04 :**
మాడ్గుల మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట శిరీష అనిల్ కుమార్ నల్లచెరువు గ్రామ సర్పంచ్ జేఏసీ బలపరిచిన అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజల కు హామీ ఇచ్చారు.

# మునుగోడులో 'ప్రత్యేక' మద్యం పాలసీ.!




**మునుగోడు డిసెంబర్ 04 వెలుతురు.**
నల్గొండ జిల్లాలో కొత్త మద్యం పాలసీ అమలుపై ఎక్సైజ్ అధికారుల నుంచి స్పష్టత కొరవడింది. మునుగోడు నియోజకవర్గం మినహా జిల్లా అంతటా వైన్ షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంచుతున్నారు. అయితే, మునుగోడులో మాత్రం మధ్యాహ్నం 1 గంట తర్వాత తెరిచి, రాత్రి 9 గంటలకు మూసేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 'ప్రత్యేక' పాలసీపై ఎక్సైజ్ అధికారులు ఇప్పటి వరకు స్పందించకపోవడం గమనార్హం.

# తల్లిపై కూతురు పోటీ, కన్నీటి విషాదాంతం

**చిట్యాల డిసెంబర్ 04 వెలుతురు:**
రాజకీయాలు కుటుంబ సంబంధాలనూ విచ్ఛిన్నం చేస్తున్నాయి. నల్గొండ జిల్లా ఏపూరు గ్రామంలో తల్లీకూతురు మధ్య నెలకొన్న రాజకీయ వివాదం కన్నీటి విషాదాంతమైంది. 3వ వార్డు అభ్యర్థులుగా తల్లి లక్ష్మమ్మను బిఆర్ఎస్, ఆమె కూతురు అశ్వినిని కాంగ్రెస్ బలపరిచింది. ఈ క్రమంలో కూతురు నామినేషన్ ఉపసంహరించుకున్నప్పటికీ ఫ్యామిలీ గొడవలు తారస్థాయికి చేరాయి. దీంతో లక్ష్మమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**- గర్దాస్ విక్రమ్ సర్పంచ్ అభ్యర్థి**

**ఇంద్రపాలనగరం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 04:**
ఒక్కసారి ఆలోచించండి ఇంద్రపాలనగరం సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా అని ఇంద్రపాలనగరం సర్పంచ్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్ గురువారం రోజున 8 9, 10 వార్డులలో ప్రచారం నిర్వహించినారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తా. గ్రామంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ప్రతినిత్యం శుభ్రం చేయిస్తా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయిస్తా వీధిలైట్ల సమస్య గ్రామంలో లేకుండా చేస్తా గ్రామంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకం అందే విధంగా చూస్తా. గ్రామంలో ఉన్న యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ ఏర్పాటు చేయించి, గ్రామం యొక్క రుణం తీర్చుకుంటామని ఒక్కసారి ఇంద్రపాలనగరం సర్పంచ్ గా అవకాశం కల్పించాలని తెలిపినారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 4:**
బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొన్నారు. బొమ్మలరమారాం మండలంలోని మేడిపల్లి, మైలారం, నాగినేనిపల్లి, తిరుమలగిరి,మైసిరెడ్డి పల్లి, హాజీపూర్,పెద్దపర్వతపూర్,తూముకుంటా రంగాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపును కోరుతు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల యొక్క గుర్తుల పై ఓటు వేసి గ్రామ అభివృద్ధి కి తోడుపడాలని కోరారు..

## పార్లమెంట్ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలను సభలో ప్రస్తావించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు



**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 04:**
STFI జాతీయ ప్రధాన కార్యదర్శి & TSUTF రాష్ట్ర అధ్యక్షులు చావ రవి , TSUTF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ , TSUTF జిల్లా అధ్యక్షులు (యాదాద్రి భువనగిరి) ముక్కెర్ల యాదయ్య అదే విధంగా డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు అందించిన రిప్రెజెంటేషన్ ఆధారంగా గురువారం రోజున పార్లమెంట్ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలను సభలో ప్రస్తావించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. లోక్ సభ లో ఆయన మాట్లాడుతూ 2010 ఆగస్టు 23కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం వల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గతంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మార్లు స్పష్టం చేసినట్లు ఆ తేదీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ వర్తించదని చెప్పడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు ఈ పరీక్షకు హాజరు కాలేదని ఇప్పుడు వారికి రెండు సంవత్సరాల లోపు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం, వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అలాగే వేలాది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్ సంక్షోభంలో పడుతుందని సభ దృష్టి కి తీసుకువచ్చారు.

## బార్ అసోసియేషన్ అధ్వర్యంలో

# దంతూరి సత్తయ్య కి ఘన సన్మానం

**- సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా బాధతలు స్వికరణ**

**- ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 04:**
రామన్నపేట అదనపు కోర్టు కి సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఎంపికై బాధ్యతలు చేపట్టిన దంతూరి సత్తయ్య కి రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.మస్జిద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్దతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హెూదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల డేవిడ్, నకిరేకంటి మోగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురూ శ్రీనివాస్, ఎండీ.అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మొగిలి పెంటా రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్**



**భువనగిరి వెలుతురు డిసెంబర్ 4:**
కామ్రేడ్ మొగిలి పెంట రెడ్డి గారు అనారోగ్యంతో ఈరోజు ఉదయం నాలుగు గంటలకు మరణించారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గారు వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ పెంటా రెడ్డి గారు ఉమ్మడి డివిజన్ కమిటీ సభ్యునిగా రైతు సంఘం డివిజన్ అధ్యక్షులుగా బొమ్మాయిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. భువనగిరి డివిజన్ లో ప్రజా సంఘాల నిర్మాణం చేయడంలో వారి పాత్ర చాలా గొప్పదని వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని భువనగిరి పట్టణంలోని అసంఘటిత కార్మికులైన హమాలీ, పవర్ లూమ్స్, బీడీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలని జరిగిన అనేక ఉద్యమాల్లో ముందున్నారని అన్నారు. బొమ్మాయిపల్లిలో అమరజీవి రామచంద్రారెడ్డి హత్యకు గురైన తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బొమ్మాయిపల్లిలో పార్టీని నిర్మాణం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారని వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీనియర్ నాయకులు గద్దె నరసింహ, ఎండి పాషా బండారు నరసింహ జిట్ట ధనాపరెడ్డి చీరక బుచ్చిరెడ్డి దండు పద్మారావు దండు యాదగిరి ఆడెపు యాదగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు వల్దాసు అంజయ్య, పర్వత బాలకృష్ణ ,దండు గిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, ఈర్లరాహుల్ , దండులత తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం అభివృద్దే నా ప్రధాన లక్ష్యం

**- మేకల మేరీ ఆనంద్**

**- భారీ ర్యాలీతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**



**తుంగతుర్తి, ధర్మారం – డిసెంబర్ 4 (వెలుతురు):**
తుంగతుర్తి నియోజకవర్గంలోని ధర్మారం గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేస్తున్న మేకల మేరీ ఆనంద్ గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. మేకల మేరీ ఆనంద్‌ను నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామెల్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేట్ చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ వేయుటకు ఆమె తన నివాసం నుండి కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరి మొదట చర్చిలో ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ దేవతలను దర్శించుకుని, అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించారు. గ్రామ ప్రజల హర్షధ్వానాలతో, ఎమ్మెల్యే మందుల సామెల్ అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా అడ్డగూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మేకల మేరీ ఆనంద్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే మందుల సామెల్ అండతో ధర్మారం గ్రామ అభివృద్ధి దిశగా నేను కృషి చేస్తాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులను తెచ్చి గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడం నా ముఖ్య లక్ష్యం. మౌలిక వసతుల కల్పనలో నా వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుంది" అని హామీ ఇచ్చారు. సర్పంచ్‌తో పాటు 8 మంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు కూడా ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో గోవింద్ చిన్నయ్య, రాయపురెడ్డి, మత్తస్ రెడ్డి, విజ్జి పటేల్, రెడ్డి మల్ల యాదయ్య, నక్క వెంకన్న, నక్క ముత్తయ్య, లాదినేని నాగన్న, శ్రీరాములు, మేకల అరుణ్ కుమార్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**- నాయిని వెంకట్ గౌడ్**



**కొల్చారం వెలుతురు న్యూస్, డిసెంబర్ 4:**
మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతు దారు నాయిని వెంకట్ గౌడ్ గురువారం కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. మేళ తాళాలతో, కార్యకర్తల కోలాహలంతో భారీ ఊరేగింపుగా నామినేషన్ కు తరలివచ్చారు. అనంతరం వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అప్పాజీపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపారు అన్నారు. గ్రామ ప్రజల ఆదరణతో సర్పంచ్ బరిలో విజయం సాధించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలవబోతున్న



**యాదగిరిగుట్ట వెలుతురు డిసెంబర్ 4:**
మల్లాపురం గ్రామంలో భారీ మెజార్టీతో గెలవబోతున్న మంగ సత్యనారాయణ ప్రచారంలో దూసుకెళ్తున్న మంగ సత్యనారాయణ గెలవాలని గురువారం రోజున ప్రచారం చేసిన యాదగిరిగుట్ట మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ బరెగె రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ఎన్నికలు కాదు బంధుత్వాలను బలిగొంటున్న స్థానిక ఎన్నికలు
- ఉమ్మడి కుటుంబాల మధ్య చిచ్చు పెడుతున్న స్థానిక ఎన్నికలు
- అన్నదమ్ముల మధ్య అగ్గి రాజేస్తున్న స్థానిక ఎన్నికలు
- బావ బామ్మర్దిల మధ్య కారాలు మిరియాలు నూరేలా చేస్తున్న స్థానిక ఎన్నికలు
- ఇప్పుడు తల్లి కూతుర్ల మధ్య ఉసుగోలిపి ప్రాణాలు తీస్తున్న స్థానిక ఎన్నికలు
- ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఒకటిగా ఉన్న వాళ్ళను విడగొట్టి ఒంటరిని చేసే స్థానిక ఎన్నికలు
- పక్క పక్కనే పగోని జేసి బద్ధ శత్రువులుగా చేస్తున్న స్థానిక ఎన్నికలు
- కలిసిమెలిసి ఉన్నోళ్లు కన్నెర్ర గావిస్తున్న స్థానిక ఎన్నికలు
- ఎడ మొఖం పెడ ముఖం పెట్టి పలకరింపు కరువైన స్థానిక ఎన్నికలు
- స్థానిక ఎన్నికలు కాదు కయ్యానికి కాలు దువ్వుతున్న ఎన్నికలు
- స్థానికంగా ఉన్న వాళ్ళని విభజించి దూరం చేసే ఎన్నికలు
- బరి గీసి ఆదిపత్యం చెలాయించడం కోసం వైకుంఠపాళి ఆట ఆడుతున్న కుట్ర కుతంత్రం కలబోసి డబ్బే ప్రధానంగా ఎగేస్తున్న రాజకీయ పార్టీలు



**రంగ కవిత గౌడ్**

వెలుతురు జిల్లా ఇంచార్జి యాదాద్రి-భువనగిరి జిల్లా




యువత మేలుకో కత్తెర గుర్తుకు ఓటు వేయండి మీ బిడ్డను గెలిపించుకోండి

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్) డిసెంబర్ 04:**

ఆర్థిక విషయాలలో మంచి అవగాహన , నిబద్ధత, క్రమశిక్షణతో, తక్కువగా మాట్లాడి ఎక్కువగా పని చేసే స్వభావం కలిగిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంతి కొణజెటి రోశయ్య 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాయువజన, క్రీడల శాఖ అధికారి దామోదర్ రెడ్డి, డిఆర్డిఓ సాంబశివరావు రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి, డిటిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ మృతి పట్ల విచారం, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపం ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**కుత్బుల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 4:**

జర్నలిస్ట్ దామోదర్‌దతాను పార్టీ స్థాపించిన తొలినాటి నుంచి తెలంగాణ ఉద్యమ వార్తల కవరేజ్‌లో చురుకుగా పాల్గొనే వాడని గుర్తు చేసుకున్న కేసీఆర్ మరియు గాంధీ హాస్పిటల్‌లో జర్నలిస్ట్ దామోదర్ మృతదేహానికి నివాళులు అర్పించిన కేటీఆర్, దామోదర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులతో మాట్లాడిన కేటీఆర్.

## నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలి..

**- చిరుమర్తి రాజు...**



**కూకట్ పల్లి డిసెంబర్ 4 వెలుతురు:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (టీపీసీసీ) ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నీ గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరుమర్తి రాజు కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటూ 2009 నుండి కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని పార్టీలో కొనసాగుతూ పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన , బెదిరింపులు వచ్చిన భయపడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసిన సందర్భంలో తనను గుర్తించి నాకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.

## మంచాల మండలంలో సర్పంచ్ నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన మంచాల సీఐ ఏ మధు



**మంచాల వెలుతురు డిసెంబర్ 4:**

మంచాల మండలం సర్పంచ్ ఎన్ని కల సందర్భంగా వివిధ గ్రామాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలను పర్యవేక్షించిన మంచాల పోలీస్ స్టే షన్ సిఐ ఏ మధు ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచాల మండలం లో వివిధ గ్రామాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్ కేం ద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జ రగకుండా పందోబస్తు ఏర్పాటుచేశాం అన్నారు అమలు నామినేషన్ల కార్యక్రమం ప్రశాంతంగా జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆరుట్ల మాజీ సర్పంచ్ ఆనంగళ్ళ యాదయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రెండవ రోజు నామినేషన్ల కిటకిట

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 04 :**



నారాయణఖేడ్ మండల పరిధిలో రెండవ రోజైన గురువారం సర్పంచ్ల,వార్డు మెంబర్ల నామినేషన్లు జోరుగా కొనసాగాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మద్దతుదారులు తమ బలగంతో కలిసి అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు చేశారు. రేపటితో నామినేషన్ల పర్వం ముగియనుండడంతో భారీగా నామినేషన్లు దాకలయ్యే అవకాశాలున్నాయి.

# జిడిమెట్ల పారిశ్రామిక వాడ భూములను కాపాడుకుంటాం

**: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





**కుత్బుల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 4:**

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామికవాడల్లో ఉన్న 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకునే %ఎ×్రూ% కుట్ర మీద పోరుబాట చేస్తూ ఈరోజు బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా హాజరవ్వగా, కేటీఆర్ పాటుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్,ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం HILTP (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోంది. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు, పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు. పరిశ్రమలు వద్దంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు,కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేట్ వ్యక్తుల భూములు కావు. ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు. కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇవ్వడం జరిగింది. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం 4,000 రూపాయలకే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తోంది. హైదరాబాద్ నగరంలో పేదలకు ఇండ్లకు, పాఠశాలలకు,ఆసుపత్రులకు, చివరికి స్మశానాలకు కూడా స్థలం లేదు. కానీ, ప్రైవేట్ వ్యక్తులకు 9,300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటోంది. ఈ 9,300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని, అక్కడ కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, ఆసుపత్రులు కట్టాలి. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కాంగ్రెస్ కట్టలేదు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలివెళ్తే, హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే ఈరోజు పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నాము. ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిగ్గుతేల్చాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నాము. ఈ అంశాన్ని ఇక్కడితో మా పార్టీ వదిలిపెట్టదు. HILT (హిల్ట్) పాలసీ కుంభకోణం పైన త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాము. నగరంలో కాలనీలలో ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తాము, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తాము. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతాము. ఈ పాలసీని వెనక్కి తీసుకొని, లక్షల కోట్ల విలువైన ప్రజల భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగుతుంది. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాము. మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాము. అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తాము. ఈరోజు రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే, అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోండి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక... తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న ఓ తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయింది అంటూ ప్రభుత్వం బాధపడుతోంది. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈరోజు మేము పర్యటిస్తున్న జీడిమెట్ల ప్రాంతంలో మార్కెట్ ధర గజానికి కనీసం లక్ష రూపాయలు ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం 4,000 రూపాయలకే పూర్తిగా భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతోంది. ఒకవైపు 170 కోట్ల రూపాయలకు ఎకరం చొప్పున భూములు అమ్మిన ప్రభుత్వం అంటూ రోజు వార్తలు రాయించుకుంటున్న సర్కార్, మరోవైపు కేవలం కోటి రూపాయలకు ఎకరం చొప్పున జీడిమెట్లలో భూమిని ఎలా అమ్ముతుంది? ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి క్షేత్రస్థాయిలో ఉన్న నిదర్శనం. మేము గతంలో తెచ్చిన గ్రిడ్ (GRID) పాలసీ ద్వారా కేవలం ఐటీ కార్యాలయాలు మాత్రమే నిర్మాణం చేసేందుకు అవకాశం ఉండేది. ఐటీ కార్యాలయాల ఏర్పాటు వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయి, పరోక్షంగా అనేకమందికి ఉపాధి లభిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, మా పాలసీ ఆదర్శం అయితే ఈ పారిశ్రామిక భూములలో ఎలాంటి కాలుష్యం లేని పరిశ్రమలకు మాత్రమే తిరిగి భూములు కేటాయించాలి. ఐటీ వంటి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు మాత్రమే అనుమతించాలి. అంతేకానీ అప్పనంగా అపార్ట్‌మెంట్లకు, విల్లాలకు ఇస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరం నుంచి కాలుష్య కారక పరిశ్రమలను బయటకి పంపించాలన్నది అందరి ఉద్దేశం. అందుకే ఎలాంటి పొల్యూషన్ లేని అంతర్జాతీయ స్థాయి ఫార్మాసిటీని ఏర్పాటు చేశాము. దాన్ని కూడా రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకుంటున్నాడు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డికి తెలిసింది కేవలం రియల్ ఎస్టేట్ దందా మాత్రమే. అందుకే అక్కడ ఫార్మాసిటీలోనూ, ఇక్కడ పారిశ్రామిక భూముల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక లోని పలు పరిశ్రమలను సందర్శించి కార్మిక సమస్యలపై కార్మికులతో, పారిశ్రామిక వేత్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన పార్టీ కాంగ్రెస్...

- **మత రాజకీయాలతో ఆ విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నది బీజేపీ**
- **పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....**




కూకట్ పల్లి డిసెంబర్ 4 వెలుతురు: అన్ని రంగాల్లో బలమైన మార్పులు తీసుకొస్తూ తెలంగాణను 2047 నాటికి దేశంలోనే ముందంజలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని బీజేపీ పై మండిపడ్డారు. కరుడుగట్టిన హిందుత్వవాది సీఎం రేవంత్ రెడ్డి అని వారు మాట్లాడింది భావజాలం గురించి, మతం గురించి కాదు ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తోందని అన్నారు. బీజేపీ రేవంత్ రెడ్డి చెప్పిన దాంట్లో పాజిటివ్ తీసుకోకుండా దాన్ని ముక్కలుగా చేసి ప్రజల మనసుల్లో చెడు భావాన్ని నింపి రెచ్చగొట్టి మరొకసారి రాజకీయ లబ్ధి పొందుదామని ప్రయత్నం తప్ప వారి ప్రయత్నం ఉదాప్రయాస అని అన్నారు. కొంతమంది క్షమాపణ చెప్పాలని, మరి కొంతమంది దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ హిందూత్వ ద్రోహి అంటున్న వారి పై తీవ్ర ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడాడు సమాజంలో జరుగుతుంది, సమాజంలో మనం జీవిస్తున్న విధానంలో మాట్లాడుతూ ఇంకా ఆయన ప్రాక్టికల్ గా ఒక ఉదాహరణగానేను పీసీసీ అధ్యక్షుడిని అయినప్పుడు అని రేవంత్ రెడ్డి ఉదహరిస్తూ, ఆరోజు నన్ను అందరూ వ్యతిరేకించారు. నేను అందరి ఇళ్లల్లోకి వెళ్లి చేతులు జోడించి సహకరించమని కోరాను. ఈ రోజు అందరూ సహకరించి, మా నాయకులందరూ కాంగ్రెస్ పార్టీ కలిసికట్టుగా సహకరించి ఒక దుర్మార్గ పాలనను అంతమొందించి ఒక ప్రజా పాలనని ఆవిష్కరించింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధానమే సమాజం మీద విషం కక్కే విధానం. భారతీయ జనతా పార్టీ నాయకులకి, ఆ మాట్లాడే హి సో కాల్డ్ హిందుత్వ వాదులకి, హిందూ మతం మీద, హిందూ ధర్మం మీద గౌరవం లేదు అన్నారు. రేవంత్ రెడ్డి హిందూ ధర్మాన్ని, జీవన విధానాన్ని ఆయన అనుభవించిన విధానాన్ని కలిపి చెప్తే తట్టుకోలేకపోయారు. మీరు మాట్లాడితే రాముడు కాదు, మేమందరం కూడా రాముడు భక్తులమే. మేమందరం కూడా హిందువులమే. మేమందరం హిందూ జీవన విధానంలో జీవిస్తున్న వ్యక్తులమే ఈ రోజు న్యాయ వ్యవస్థ నుంచి మొదలుకొని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, అన్ని వ్యవస్థలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. దానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకి నిధులు ఏమి ఇచ్చారు, దానికి సమాధానం చెప్పండి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామచందర్ రావు మీరు ఈ ప్రశ్నలకి సమాధానం చెప్పాలని మీ భాగస్వామ్యం ఏమిటి తెలంగాణ అభివృద్ధిలో అది చెప్పండి. అంతేగాని అవాకులు, చవాకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలకి పెడర్థాల తీసి, ప్రజలు తప్పుదోవ పడొద్దు అని తెలియజేస్తూ, మరొక్కసారి బీజేపీ నాయకుల్ని మీ జీవితం మొత్తం, బతుకంతా మతాన్ని రాజకీయాలకు అడ్డుపెట్టుకొని బతికే బతుకే తప్ప ఆ మతంలో ఉన్న సామరస్యాన్ని, ఆ మతంలో ఉన్న భిన్నత్వాన్ని, ఆ మతంలో ఉన్న ఏకత్వాన్ని మనకి ఇంతమంది దేవుళ్ళను ఇచ్చింది. మేము హిందూ దేశంలో బతుకుతున్నాం, భారతదేశంలో బతుకుతున్నాం, భారతదేశం గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం, మేము అదే జీవన విధానంలో ఉన్నాం కాబట్టి మేము ఏ మతాన్ని కించపరచమని అదే విధంగా మా మతంలో మేము బతుకుతాం, పక్క మతాన్ని గౌరవిస్తాం అని అన్నారు. మా ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలు కంప్లీట్ అయిన సందర్భంగా ఫ్యూచర్ సిటీ ఈ దేశానికి, ప్రపంచానికే హైదరాబాద్ ఆదర్శంగా ఉండాలని ఒక ప్రణాళిక ప్రకారం 2047 రైస్ ఇన్ తెలంగాణ అవిష్కరించబోతున్నారు. తెలంగాణ ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధికి బాటలు వేయబోతున్నారు. కోర్ సిటీగా, అర్బన్ సిటీగా, రూరల్ సిటీగా తెలంగాణను విభజించి, ప్రతి తెలంగాణలో ఉన్న ప్రతి పౌరుడికి భవిష్యత్తు ఆశజనకంగా, భవిష్యత్తు సుందరంగా, భవిష్యత్తులో ప్రశాంతంగా తెలంగాణలో బతకగలుగుతామని ప్రపంచ దేశాలకి, అనేక రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తూ చేస్తుంటే, ఆయన మాట్లాడిన మంచి మాటల్ని, ఆయన మాట్లాడిన హితబోధని, ఆయన అనుసరించుకున్న జీవితాన్ని మీరు తప్పుగా చిత్రీకరించి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

## మాజీ మంత్రివర్యులు డా. ఏ.చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరినా బి.ఆర్.స నాయకులు

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 04:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ క్యాంప్ కార్యాలయంలో కోహిర్ మండలం కొత్తూరు (డి) గ్రామ నాయకులు సమూహంగా కాంగ్రెస్ పార్టీ కండువా ధరించారు.బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ సఫియుద్దీన్, సంగమేష్, వార్డ్ సభ్యులు తజోద్దీన్, శేఖర్, గ్రామ నాయకులు గౌసొద్దీన్, హుస్సేన్, మీరా, సర్దార్ తదితరులు పార్టీ మార్పు ప్రకటించారు. అదే విధంగా చింతలగట్టు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ప్రమోద్, రాజేందర్, రాజు, ఎసన్న, గోపాల్, రత్నయ్య కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. ఏ. చంద్రశేఖర్, జనాభిమానం కాంగ్రెస్ వైపు మళ్ళుతోంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ మార్గదర్శకత్వం ప్రజల్లో



విశ్వాసం పెంచుతోందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కొత్తగా చేరిన నాయకుల సహకారం పొందుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లన్న పటిల్, కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి మామిడి బిఆర్ఏస అభ్యర్థి గా జీడిమెట్ల జలందర్

**మునుగోడు డిసెంబర్ 04 వెలుతురు:**

అభివృద్ధి అడ్డుకునేవారి పై కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త.



ప్రజల్ని మభ్యపెట్టే వాళ్లకు గ్రామంలో స్థానం లేదు.డబ్బు, దబాయింపు ఎలక్షన్లో నడవవు ఎ పట్టుబడితే చర్యలు ఖాయం. “చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరైనా సరే సూటిగా కేసు.ప్రజా స్వామ్యాన్ని గందరగోళపెట్టే ప్రయత్నం చేస్తే వెంటనే బయటపెడతాం అని చీకటి మామిడి సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలందర్ తెలిపారు ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించండి వార్డు ప్రజలందరూ కలిసి ఉంగరం గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించమని గురువారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామం లో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలాగా మా కుటుంబ సభ్యులు లాగా కాపాడుకుంటామని, అన్నారు. ముఖ్యంగా మహిళలు యువకుల ముందుండి గెలిపించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు నచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని అన్నారు.


## అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ముంబై ట్రాన్స్‌పోర్ట్ యజమాని ఖదీర్ సేట్ గారి భార్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముజాహిద్ సేట్ తల్లి మృతిచెందిన ఘటన తీవ్ర విషాదం నింపింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ గురువారం వారి ఇంటిని సందర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడిన డాక్టర్ చంద్రశేఖర్, శోకసంతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. అంత్యక్రియల కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండెం నర్సింలు, మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్సూద్ అహ్మద్, జెజె జావీద్, ఖాజ మియా, మాజీ కౌన్సిలర్ యునుస్, నయీమ్ అహ్మద్, ఇనయత్, మొయిజ్, అయూబ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రథోత్సవము,దత్త జయంతి

**- శబరిమాత సన్నిధిలో భక్తుల కోలాహలం**





**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 04 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో దత్త జయంతి సందర్భంగా తాడ్వాయి లోని శ్రీ శబరిమాత ఆలయంలో గురువారం రథోత్సవ కార్యక్రమం,దత్త జయంతి అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి శబరిమాతను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకుల ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమం, డోలాహారనము కన్నుల పండుగ నిర్వహించగా భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలు,నారాయణఖేడ్ నియోజకవర్గంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఖేడ్ భక్తులు రామకృష్ణ సార్,చిప్ప అనంతం, మెట్టు శ్రీనివాస్,బసిరెడ్డి,గోస్కె శ్రీనివాస్, అంబదాస్ లు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ (పిటి) శ్రీ లలితా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

**తూప్రాన్, వెలుతురు డిసెంబర్ 04:**



తూప్రాన్ మండలం వెంకటాపురం (పి.టి) గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం ప్రాంగణంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, దేవి ఉపాసకుడు, యజ్ఞ క్రతువు బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, అర్చనలు వైదిక మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి దత్త భిక్ష కార్యక్రమం జరపడం జరిగింది. పరిసర ప్రాంతాల భక్తులు సకుటుంబ సపరివారాలతో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందే భాగ్యం కలిగిందని బ్రహ్మశ్రీ రవీంద్ర శర్మ తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటలకు తూప్రాన్ శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో కూడా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు భక్తి భావంతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, దత్త భిక్ష కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సోమయాజుల సాయి శర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**- సేవల అమలు, వసతులపై సమగ్ర సమీక్ష చేసిన సీనియర్ సివిల్ జడ్జి జి. కవిత దేవి...**




**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 04:**
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి భవిత కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో ఉన్న వికలాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు, వారి కోసం ఏర్పాటు చేసిన విద్యా సదుపాయాలు, ఆహారం, ఆటపాట సామగ్రి, శిక్షణా పరికరాలు వంటి అంశాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. ప్రతి విభాగాన్ని ప్రత్యక్షంగా సందర్శించిన ఆమె, విద్యార్థుల అవసరాలు, సౌకర్యాలపై సిబ్బందిని విచారించారు. ఇంకా సేవలు మెరుగుపర్చాల్సిన అంశాలపై సూచనలు జారీ చేశారు. తదనంతరం ప్యానెల్ న్యాయవాదులు, ఎం.ఈ.వో, భవిత కేంద్ర అధ్యాపక బృందంతో సమావేశం నిర్వహించి, కేంద్రంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమ చర్యలపై చర్చించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు రుద్రయ్య స్వామి, విజయ్ కుమార్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, ఎం.ఈ.వో మాణయ్య, రిటైర్డ్ ఎం.ఈ.వో బస్వరాజ్, మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్చెరు వెలుతురు డిసెంబర్ 04:**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరు ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తదితరులు.



# "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం

- సైబర్ మోసాల నివారణకు జహీరాబాద్ రూరల్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం
- డిజిటల్ అరెస్ట్ నుండి ఫేక్ ట్రేడింగ్ వరకు
- సైబర్ మోసాలపై అప్రమత్తతే కీలకం అని సూచించిన పోలీసులు...
- 1930 హెల్ప్‌లైన్ 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించిన అధికారులు...






**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 4 :**
తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం భాగంగా, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీసులు గురువారం రంజోల్ గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ ఫర్ గర్ల్స్‌లో ప్రత్యేక సైబర్ భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు, డి-4-సి శాఖ పర్యవేక్షణలో జరుగుతున్న నెలవారీ "సైబర్ జాగ్రుక్తా దివాస్"లో భాగంగా నిర్వహించబడింది. సైబర్ మోసాలు విస్తరిస్తున్న నేపథ్యంలో, డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుంది అని అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న యస్.ఐ. ఎం. కాశీనాథ్ హెచ్చరించారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న లోన్ యాప్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ద్వారా జరిగే చోరీలు, జాబ్ ఫ్రాడ్, ఫేక్ ట్రేడింగ్ స్కామ్‌లు వంటి మోసాల గురించి విద్యార్థులకు వివరించారు.

### 1930 హెల్ప్‌లైన్ - గోల్డెన్ అవర్ ప్రాముఖ్యం:

సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంట అత్యంత ముఖ్యమని, ఆ సమయంలో 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇస్తే కోల్పోయిన డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ అంశంపై విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగారు.

### డిజిటల్ అరెస్ట్‌మొత్తం మోసమే:

ఇటీవలి కాలంలో పెరుగుతున్న "డిజిటల్ అరెస్ట్" మోసాలపై పోలీసులు ప్రత్యేకంగా హెచ్చరించారు. పోలీసు శాఖ ఎవరినీ వీడియో కాల్ లేదా ఆన్లైన్ ద్వారా అరెస్ట్ చేయదని, భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు వెంటనే గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశం:

డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశం చేరవేయడమే లక్ష్యం అని స్టేషను సైబర్ వారియర్ రమేష్ తెలిపారు.
సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తతే శక్తివంతమైన ఆయుధమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ రమేష్, పోలీసు సిబ్బంది గోపాల్, మోహన్ నాయక్, వనజా, కాలేజ్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సృజన, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల రహిత భారతదేశం సాధ్యం అవుతోంది

## *సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రభుత్వ 100 రోజుల ప్రచారానికి స్కోప్ సంస్థ మద్దతు: డాక్టర్ బండి సాయన్న.*




**సంగారెడ్డి జిల్లా వెలుతురు 04:**
భారతదేశాన్ని 2030 నాటికి బాల్య వివాహరహిత దేశంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వం అత్యంత దృఢ నిశ్చయంతో, సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు "బాల వివాహ ముక్త భారత్" తొలి వార్షికోత్సవాన్ని విశేష ఉత్సాహంతో నిర్వహించాయి. ఈ జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్న స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ప్రభుత్వ లి"100 రోజుల విశాల అవగాహన కార్యక్రమం"లిను విజయవంతం




చేయేందుకు అన్ని శాఖలతో సమన్వయంగా పని చేయనున్నట్లు ప్రతిజ్ఞ చేసింది. న్యూఢిల్లీలో కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాల్య వివాహాలకు కారణమయ్యే సామాజిక వాతావరణాన్ని సున్నితంగా మార్చేందుకు ఈ 100 రోజుల ప్రణాళిక రూపొందించబడింది. స్పష్టమైన విధానాలు, స్థిరమైన చర్యలు, గ్రామీణ స్థాయి కృషితో శిశు వివాహాల నిర్మూలన దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల వ్యాఖ్యానించారు. కేంద్ర నోటిఫికేషన్కు స్పందిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య , కుటుంబ సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పాఠశాల విద్య, ఉన్నత విద్య శాఖలకు చెందిన అన్ని అధికారులకు ఈ ప్రచారంలో సక్రియంగా పాల్గొనాలని ఆదేశించింది. జిల్లా సంస్థలు చేపడుతున్న ఉత్తమ చర్యలను అభినందించిన స్కోప్ సంస్థ అధ్యక్షుడు డా. బండి సాయన్న అన్నారు: "మా జిల్లాల్లో ప్రభుత్వ యంత్రాంగం బాల్య వివాహాలపై నిరంతరం పోరాటం చేస్తోంది. వారి సమన్వయంతో మేము చాలా కార్య క్రమాలు చేశాం. దేశం మొత్తం ఏకమై, అత్యున్నత నాయకత్వం మార్గనిర్దేశం చేస్తున్న ఈ సమయంలో, 2030 కన్నా ముందే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించగలమని నమ్మకం వచ్చింది . ఒకప్పుడు అసాధ్యమని భావించిన కూడా ఈరోజు భారతదేశం సాధ్యం చేయగలుగుతుంది. ఈ చారిత్రక క్షణంలో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణం." 250 కంటే ఎక్కువ ఎన్జీవోలతో పనిచేస్తున్న దేశంలోని అతిపెద్ద పిల్లల రక్షణ నెట్వర్క్లలో ఒకటైన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్తో స్కోప్ సంస్థ భాగస్వామ్యంలో పనిచేస్తోంది. గత ఏడాదిలోనే ఈ నెట్వర్క్ భారత దేశంలో ఒక లక్షకు పైగా బాల్య వివాహాలను అడ్డుకుంది.
100 రోజుల విశాల అవగాహన కార్యక్రమం ప్రధానంగా ఈ విభాగాల్లో అమలు చేయబడుతుంది
పాఠశాలలు మరియు శిక్షణ సంస్థలు.
వివాహాలు జరిగే ఆధ్యాత్మిక సంస్థలు.
వివాహ సేవలందించే సంస్థలు (దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు, కళ్యాణ మండపాలు, బ్యాండ్ పార్టీలు).
పంచాయతీలు, మున్సిపల్ వార్డులు.
ఈ కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం %-% 8 మార్చి 2026న ముగుస్తుంది. ఇది రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిల్లో మూడు దశల్లో అమలు అవుతుంది.
1. పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో అవగాహన.




2. ఆధ్యాత్మిక సంస్థలు, వివాహ సేవలందించే వర్గాలతో ప్రత్యేక కార్యక్రమాలు.
3. గ్రామ పంచాయతీలు మరియు వార్డుల ద్వారా సముదాయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం.
దీనికి సంబంధించి జిల్లా పరిపాలనలకు ఇప్పటికే విపులమైన మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి.



# నేల తల్లికి వందనం




## నేడు ప్రపంచ నేల దినోత్సవం
## మట్టి తల్లిని స్మరించుకునే రోజు

- భూమి పరిమిత వనరు - భవిష్యత్ తరాల కోసం సంరక్షణ అత్యవసరం
- రసాయన ఎరువుల అధిక వాడకం
- భూసారం తగ్గుదలకు ప్రధాన కారణం
- సేంద్రియ & శాస్త్రీయ సాగు పద్ధతులే సుస్థిర ఆహార భద్రతకు మార్గం
- యంగలి గోపి గౌడ్, అగ్రి ప్రొఫెషనల్ మాజీ డిప్యూటీ హెడ్



భూమి మనిషికి ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన వనరు. మనిషి అభివృద్ధి గగనాన్ని తాకుతున్నా, భూమి మాత్రం విస్తరించడం లేదు. పెరుగుతున్న జనాభాతగ్గుతున్న భూసారం అనే వ్యతిరేక పరిణామం ప్రపంచానికి పెద్ద ఆందోళన. ఐక్యరాజ్యసమితి తాజా అంచనాల ప్రకారం, 2050 నాటికి ప్రపంచ జనాభా దాదాపు 900 కోట్లకు చేరుకోనుంది. ఆ జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి



చేయాలంటే వ్యవసాయ దిగుబడిని కనీసం 60 శాతం పెంచాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో భూమిలోని సారాన్ని కాపాడటం చాలా అవసరం.

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా అవగాహన మాత్రమే కాకుండా చర్యలు కావాలి.
2013లో ఐరాస డిసెంబర్ 5వ తేదీని "ప్రపంచ మృత్తిక దినం"గా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మట్టి ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే మట్టి రక్షణ అన్నది ఒకరోజు గుర్తు చేసుకునే పని కాదు, భూమిని భద్రపరిచే విధానాలు రోజువారీ సాగులో భాగం కావాలి.
మట్టి బలంగా ఉంటే పంట బలంగా ఉంటుంది. పంట బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. నేలలో జీవ ప్రపంచం - సారానికి అసలు మూలం. ఒక్క చదరపు మీటర్‌లోని ఆరోగ్యకరమైన నేలలో వేల రకాల సూక్ష్మజీవులు జీవిస్తాయి. ఇవే నేలలో పోషక చక్రాన్ని కొనసాగించి, కర్బనాన్ని నిలుపుకుని, పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. ఈ జీవ వ్యవస్థలు దెబ్బతింటే నేల క్రమంగా బీడుబూమిగా మారుతుంది. పంటల పోషక అవసరాలు పెరుగుతాయి, అయితే నేల వాటిని అందించే సామర్థ్యం తగ్గిపోతుంది. ఇది చీడపీడల ప్రబలిక, దిగుబడి తగ్గుదల, ఉత్పత్తి వ్యయం పెరుగుదలకు దారితీస్తుంది. అశాస్త్రీయ సాగు పద్ధతులు ౹ నేల కోసం మౌన ప్రమాదం. 1960ల హరిత విప్లవం భారత దేశం ఆకలిని తగ్గించినా, రసాయనిక వ్యవసాయంపై అధిక ఆధారపడటంతో నేల ఆరోగ్యం క్రమంగా క్షీణించింది.

### *ప్రస్తుతం ప్రధాన సమస్యలు:*

అధిక రసాయన ఎరువుల వినియోగం
పురుగుమందుల అపరిమిత పిచికారీ
లోతైన దుక్కితో నేల నిర్మాణం దెబ్బతినడం
ఒకే పంట సాగు (monocropping)
భూసార పరీక్షలు లేకుండానే ఎరువుల వినియోగం

ఈ పద్ధతులు తాత్కాలికంగా దిగుబడిని పెంచినా, దీర్ఘకాలంలో నేలలో సేంద్రియ కార్బన్ శాతం తగ్గిపోవటానికి మరియు నేల నిస్సారతకు కారణమవుతున్నాయి.

### *భూమిని రక్షించే శాస్త్రీయ సాగు పద్ధతులు :*

భూమిని బలోపేతం చేయడం రైతుల చేతుల్లోనే ఉంది.

నేల ఆరోగ్యాన్ని పెంచే సాగు విధానాలు
సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు
భూసార పరీక్షల ఆధారంగా పోషకాల వినియోగం
పంట మార్పిడి, అంతర్ పంటలు, మిత్ర పంటలు
మల్చింగ్ - నేలను కప్పి ఉంచే పద్ధతి
సమగ్ర చీడపీడ యాజమాన్యం
నీటి సమర్థ వినియోగం - డ్రిప్ & స్ప్రింక్లర్ వ్యవస్థలు
పశుపోషణ - వ్యవసాయం అనుసంధానం
వ్యవసాయ అటవీ (Agroforestry)
పద్ధతులు దిగుబడులను నిలకడగా పెంచడమే కాక భూమిని దీర్ఘకాలం పాడవకుండా కాపాడతాయి.

### *భూమాతను కాపాడటం - రైతులకే కాదు, సమాజం మొత్తానికి బాధ్యత*

భూమి కేవలం రైతులే వాడుతున్నారని భావించడం పొరపాటు. భూమిపై ఆధారపడి ఉన్నది సంపూర్ణ మానవజాతి. కాబట్టి:
రైతులు - సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి
ప్రభుత్వాలు - మట్టి సంరక్షణ విధానాలు బలోపేతం చేయాలి
పరిశ్రమలు - వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించాలి
వినియోగదారులు - సహజ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి
భూమిని కాపాడటం భావోద్వేగం కాదు.. భవిష్యత్ తరాలకు మనం ఇవ్వాల్సిన ఋణస్వీకారం.

### *రైతులకు నా ప్రత్యేక సందేశం*

అధిక దిగుబడి మాత్రమే లక్ష్యం కాకూడదు.
స్థిరమైన దిగుబడి - రైతు భవిష్యత్తును, భూమి భవిష్యత్తును రక్షించే మార్గం.
రసాయనాలపై ఆధారపడే వ్యవసాయానికి బదులుగా - సహజ + శాస్త్రీయ + సుస్థిర వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలి.

భూమి బతికితేనే వ్యవసాయం బతుకుతుంది.
వ్యవసాయం బతికితేనే రైతు బతుకుతాడు.
రైతు బతికితేనే దేశం బతుకుతుంది.



**యంగలి గోపి గౌడ్**
**వ్యవసాయ విశ్లేషకుడు,**
**ఏఐపీసీ అగ్రి ప్రొఫెషనల్స్ తెలంగాణ రాష్ట్ర**
**మాజీ డిప్యూటీ హెడ్.**

# ఆదాలాబాద్‌కు ఇక మహర్దశ

**- సిఎం హామీతో మారనున్న ముఖచిత్రం**

**- మంత్రి వివేక వెంకటస్వామి**




**ఆదిలాబాద్,డిసెంబరు4( వెలుతురు):**
సిఎం రేవంత్ రెడ్డి హామీలతో ఆదిలాబాద్ రూపురేఖలు మారనున్నాయని మంత్రి వివేక్ అన్నారు. అలాగే రాష్ట్రంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 95 శాతం స్థానాల్లో విజయం సాధిస్తారని, ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి పరాభవం తప్పదని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు వాటిని పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందన్నారు. ఆదిలాబాద్ సిఎం సభలో పాల్గొన్న అనంతరం ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు, విశ్వవిద్యాలయం రావడం ప్రజాప్రభుత్వం విజయమని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామన్నారు. సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ, నూతన రేషన్ కార్డులు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ ఎన్నికల్లో వీటినే ప్రచారాస్త్రాలుగా నాయకులు ఉపయోగించాలని సూచించారు. అనంతరం పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సింగరేణిలో కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి తమ ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కే ఓసీ విస్తరణతో ఏరియాకు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఓసీ విస్తరించే ప్రాంతాల్లో ప్రజల డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలన్నారు.సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులకు సంబంధించి ఒరిస్సా తరహాలోనే వేలం పాటంలో దక్కించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

# సర్పంచ పదవి కోసం కుటుంబ పోటీ

**- ఒకే కుటంబం నుంచి బరిలో ముగ్గురు**

**జగిత్యాల,డిసెంబరు4( వెలుతురు):**
తెలంగాణలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిత్ర, విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓ గ్రామంలో సర్పంచ్ బరిలో తల్లి, కూతుర్లు పోటీ చేస్తుండగా మరో చోట అన్నా, చె÷-లలెలు పోటీ చేస్తుండడంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయపల్లిలో తల్లి, కూతురు పోటీ చేస్తుండగా గుమ్లాపూర్ లో సొంత అన్నా, చె÷-లలెలు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే, సర్పంచ్ ఎస్సీ జనరల్ కు ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బరిలో నిలబడ్డారు. తెడ్డు శివకుమార్ తో పాటు సొంత చెల్లెలు రౌట్ల స్రవంతి, స్రవంతి పెద్ద నాన్న కుమారుడు తెడ్డు రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఇక, సర్పంచ్ స్థానానికి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పోటీ చేస్తుండగా సర్పంచ్ పదవి ఎవరిని వరించబోతుందని జిల్లా ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. కాగా, రౌట్ల స్రవంతికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుండగా ఆమె అన్న తెడ్డు శివకుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, పెద్ద నాన్న కుమారుడు తెడ్డు రమేష్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.

# అఖండ విడుదలపై ఆంక్షలు

**- మద్రాస్ హైకోర్టు ఆదేశాలు**

**చెన్నై,డిసెంబర్4( వెలుతురు):**
నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ' సినిమా సీక్వెల్ అయిన 'అఖండ 2' విడుదలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సినిమా విడుదలపై తాత్కాలిక నిషేధం విధిస్తూ డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ 'అఖండ 2' సినిమా థియేట్రికల్, డిజిటల్ విడుదలలన్నింటినీ నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ ÷ూ.ఓ. సుబ్రమన్యం మరియు జస్టిస్ అ. కుమారప్పన్ లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ ఆంక్షలను విధించింది. ఈ కేసులో పిటిషనర్‌గా ఉన్న ఎరోస్ ఇంటర్నేషనల్ మీడియా లిమిటెడ్ పక్షాన కోర్టు ఈ తీర్పును ఇచ్చింది. ఎరోస్ సంస్థ ప్రధానంగా 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పిపై తీవ్ర ఆరోపణలు చేసింది. సినిమా నిర్మాతలు తమకు చెల్లించాల్సిన ?28 కోట్లు చెల్లించకుండానే సినిమాను విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఎరోస్ ఆరోపించింది. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కు అనుబంధ సంస్థ అయిన 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పి సినిమా విడుదల ఎ÷-లాన్ చేసిందని ఎరోస్ వాదించింది. ఎరోస్ ఇంటర్నేషనల్ తరఫున సీనియర్ కౌన్సిల్‌లు తమ వాదనలు వినిపించారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం, కోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు 'అఖండ 2' సినిమాను ఏ రూపంలోనూ విడుదల చేయడం అసాధ్యం అని అంటున్నారు.




# కోతుల సమస్యతో రైతుల పరేషన్

**- జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి**

**- లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**




**న్యూఢిల్లీ,డిసెంబర్ 4( వెలుతురు):**
కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని.. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయంలాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

# ఉద్యోగాల పేరిట ఎర

**- సైబర్ క్రైమ్ ఉచ్చులో దింపడం**

**- మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు**

**హైదరాబాద్,డిసెంబరు4( వెలుతురు):**
నిరుద్యోగులే వారి టార్గెట్.. విదేశాల్లో మంచి ఉద్యోగం అని చెబుతారు.. లక్షల్లో జీతం, అన్ని రకాల సౌకర్యాలుంటాయని నమ్మబలుకుతారు..విదేశాలకు పంపిస్తారు.. విదేశాల్లో ఉద్యోగం అని ఎన్నో ఆశలతో వెళ్లిన నిరుద్యోగులకు చేయకూడని పనులన్నీ చేయిస్తారు. విదేశీ ఉద్యోగం పేరుతో సైబర్ క్రైమ్ కాల్ సెంటర్లకు నిరుద్యోగ యువతను పంపుతున్న మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. నిరుద్యోగ యువతను ఆకర్షించి మోసాలకు పాల్పడుగున్న సైబర్ క్రైం ఏజెంట్ల గ్యాంగ్ ను పోలీసులు పట్టుకున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడ సైబర్ క్రైం చేయిస్తున్న ఏజెంట్ల గ్యాంగ్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మియన్మార్, థాయ్‌లాండ్‌కు తరలిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం, మైసూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి ఈ గ్యాంగ్ పై పలు కేసులు నమోదు చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో పొంచివున్న ప్రమాదంపై యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# పాతబస్తీలో యువకుడి దారుణ హత్య

**- రియల్ వ్యాపారి జునైద్‌గా గుర్తింపు**

**హైదరాబాద్,డిసెంబరు4( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి కత్తి పోట్లతో పడి ఉన్నట్లు పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు బాధితుడిని హుటాహుటిన సంతోష్‌నగర్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు పాతబస్తీ రెయిన్ బజార్‌కు చెందిన మహమ్మద్ జునైద్ (30)గా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన జునైద్‌ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో పొడిచారని.. తీవ్రంగా గాయపడిన జువైద్‌ను ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనంతరం జునైద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ హత్యకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే నిందితులు, బాధితుడు ఇద్దరూ కూడా బంధువులే అని అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ తెలిపారు. జువైద్‌ను ఎందుకు హత్య చేశారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు.

# భారత్ రూపాయి పతనం

**- విదేశాల నుంచి ఎన్నారైల డబ్బు బదిలీలు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4( వెలుతురు):**
రూపాయి ధర పడిపోవడంతో గల్ఫ్ నుంచి ఎన్నారైలు స్వదేశానికి భారీగా డబ్బులు పంపిస్తున్నారు. ఒక దిర్హమ్‌తో పోలిస్తే భారత కరెన్సీ విలువ ప్రస్తుతం 24.5 రూపాయలుగా ఉంది. కొన్ని రోజులుగా అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోన్న నేపథ్యంలో దిర్హమ్‌లను మార్చుకున్నప్పుడు తమకు సాధారణం కంటే ఎక్కువ ఇండియన్ కరెన్సీ లభిస్తుందని యూఏఈలో నివసిస్తోన్న భారతీయులు చెబుతున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయలు తమ దేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు బదలాయింపు చేస్తున్నారు. ఈ క్రమంలో గల్ఫ్ దేశం యూఏఈ నుంచి నగదు ప్రవాహం భారీగా పెరిగింది. రూపాయి పతనం వేళ అక్కడ ఉన్న భారతీయుల నుంచి రెమిటెన్స్‌లు మూడు రెట్లు పెరిగినట్లు ఖలీజ్ టైమ్స్ కథనం వెల్లడించింది. యూఏఈ దిర్హమ్‌తో పోలిస్తే రూపాయి పడిపోతుండటంతో స్వదేశానికి డబ్బు పంపించడానికి ఇదే సరైన సమయమని ఎన్‌ఆర్ఐలు భావిస్తున్నారని పేర్కొంది. దాంతో ఈ అవకాశాన్ని వదులుకో కూడదని భావిస్తున్న భారతీయులు కొందరు ఎక్కువ మొత్తంలో నగదును స్వదేశానికి పంపిస్తున్నారని వెల్లడించింది. ఇదిలాఉంటే.. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో ఒక దశలో మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. ఈ క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటంతో, డాలర్లకు (జా ఆస్గ్ీ÷÷జీస) గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.

# కేరళలో భారీగా ఎక్సైజ్ తనిఖీలు

**- రూ.72 లక్షల నగదు పట్టివేత**

**- ఎపికి చెందిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**తిరువనంతపురం, డిసెంబర్ 4( వెలుతురు):**
కొట్టాయంలో అంతర్రాష్ట్ర బస్సులో లెక్కల్లో చూపని సుమారు రూ.72 లక్షల నగదును ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ, కేరళ మధ్య నడిచే అంతరాష్ట్ర బస్సులో ఈ డబ్బును గుర్తించారు. వీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, కేరళలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సందర్భంగా మాదకద్రవ్యాల, నల్లధనం అక్రమ రవాణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. కొట్టాయంలోని కురవిలంగాడ్‌లో జరిగిన తనిఖీలలో, అధికారులు బస్సులోని ఒక బ్యాగ్‌లో దాచిన నగదు కట్టలను కనుగొన్నారు. మరింత అనుమానం రావడంతో ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా, వారి వద్ద మరింత నగదు ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.72 లక్షలు ఉందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ఏపీకి చెందిన షేక్ జాఫర్ (59), షాషాస్‌గా గుర్తించారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలను ఇద్దరూ సమర్పించలేక పోయారు. ఇద్దరు అనుమానితులను తదుపరి దర్యాప్తు కోసం ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. భారీగా పట్టుబడిన ఈ నగదు వెనుక హవాలా రాకెట్ ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల ఫోన్‌లను కూడా జప్తు చేశారు. నిధులను ఉగ్రవాద కార్యకలాపాల వినియోగం కోసం తరలిస్తున్నారా? లేదా వేరే దేని కోసమా? అని తెలుసుకోవడానికి సైబర్ ఫోరెన్సిక్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు స్మగ్లర్లు అంతర్రాష్ట బస్సులను ఎక్కువగా వినియోగిస్తుంటారు. చిన్న ప్రైవేట్ వాహనాల మాదిరిగా కాకుండా, బస్సులను తనిఖీల కోసం చాలా అరుదుగా ఆపివేస్తారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని చాలా అరుదుగా మాత్రమే బస్సులను తనిఖీ చేస్తుంటారు. ఈ అవకాశాన్ని కొన్ని ముఠాలు అక్రమాల కోసం వాడుకుంటున్నాయి.

# సైబర్ నేరగాళ్ల షాక్

**- పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్**




**హైదరాబాద్, డిసెంబర్ 4( వెలుతురు):**
తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ౖ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

# హైదరాబాద్ ప్రైవేట్ రాకెట్ ప్రత్యేకతలేంటి?

**హైదరాబాద్, డిసెంబర్ 4( వెలుతురు):**
'ఓపెనింగ్ స్పేస్ ఫర్ ఆల్ (అంతరిక్షంలో అందరికీ అవకాశం)"ఈ నినాదంతో స్థాపించిన హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రాకెట్‌ను తయారు చేసింది. ఇది భారతదేశపు తొలి వాణిజ్య ఆర్బిటాల్(భూకక్ష్య) రాకెట్‌గా ప్రకటించింది. ఈ రాకెట్‌కు భారత అంతరిక్ష పితామహుడిగా పేరొందిన విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-1గా నామకరణం చేసింది. ఇప్పటివరకు రాకెట్లు అంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలోనే తయారయ్యేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష సాంకేతికతలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడంతో విక్రమ్-1 రాకెట్‌ను తయారు చేసి ప్రయోగానికి సిద్ధమవుతోంది స్కైరూట్ ఏరో స్పేస్ కంపెనీ. ఉపగ్రహాల(శాటిలైట్స్)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లడంలో లాంచ్ వెహికల్స్‌దే కీలకపాత్ర. ఉపగ్రహాల బరువును బట్టి లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తుంటారు. ఇస్రో తరఫున పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్(పీఎస్ఎల్వీ), జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్(జీఎస్ఎల్వీ) వంటి వాటిని ఉపయోగిస్తున్నారు. వీటిల్లో పీఎస్ఎల్వీకి సుమారు 1400 కిలోల బరువు వరకు మోసుకెళ్లే సామర్థ్యం ఉంది. జీఎస్ఎల్వీకి సుమారు 4 వేల నుంచి 6 వేల కిలోల పేలోడ్ సామర్థ్యం ఉంది. స్పేస్ టెక్నాలజీలో ప్రైవేటు పెట్టుబడులు లేదా కంపెనీలకు అవకాశం కల్పించాలని జూన్ 2020లో కేంద్ర కేబినెట్ నిర్ణయించడంతో ఈ రంగంలో పెద్దసంఖ్యలో కంపెనీలు ఏర్పాటయ్యాయి. అప్పటికి రెండేళ్ల కిందటే 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ ప్రారంభించారు ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, భరత్ కుమార్ డాకా."ఆ సమయంలో పెద్దగా ఫండింగ్ లేదు. స్పేస్ టెక్నాలజీలో అంత ప్రతిభ లేదు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో లబ్ధి పొందాం" చెప్పారు పవన్ కుమార్. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీతో పోల్చితే స్కైరూట్ అభివృద్ధి చేసిన విక్రమ్ -1 లాంచ్ వెహికల్ పే లోడ్ సామర్థ్యం చాలా తక్కువే. దీని పే లోడ్ సామర్థ్యం 500 కిలోలుగా ఉందని, ప్రాథమికంగా 350 కిలోల పే లోడ్ సామర్థ్యంతో ప్రయోగాలు చేపడతామని పవన్ కుమార్ చెప్పారు ."40 టన్నుల బరువు, 20 మీటర్ల ఎత్తుతో లాంచ్ వెహికల్ ఉంటుంది" అని చెప్పారు. భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల వరకు అంతరిక్షంలోకి వెళ్లగలదని స్కైరూట్ కంపెనీ చెబుతోంది. సెకనుకు 8 కిలోమీటర్ల వెలాసిటీతో శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగివుంది. 1.7 మీటర్ల వ్యాసంతో 1200 కేఎన్ థ్రస్ట్ సామర్థ్యంతో లాంచ్ వెహికల్ తయారైంది. త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్ కారణంగా సాధారణ ఇంజిన్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ



బరువుంటుంది. సాలిడ్ ఫ్యూయెల్ బూస్టర్స్, కార్బన్ కంపోజిట్ స్ట్రక్చర్ (కార్బన్ ఫైబర్‌తో తయారైనవి) కలిగివుంది. ఏరోస్పేస్ కంపెనీ 2022 నవంబర్ 18న సబ్ ఆర్బిటాల్(భూ ఉప క్షక్ష్య) లాంచ్ వెహికల్‌ను ప్రయోగించింది. దీనికి అప్పట్లో విక్రమ్-ఎస్‌గా నామకరణం చేశారు. ఇది భూమి ఉపరితలం నుంచి 80 కిలోమీటర్ల వరకు వెళ్లి భూ ఉపకక్ష్యను తాకింది. కానీ, దీనికి శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం లేదు. "విక్రమ్- ఎస్ అనేది టెస్ట్ రాకెట్ మాత్రమే" అని పవన్ చెప్పారు. ఆ ప్రయోగం విజయవంతం కావడంతో విక్రమ్-1 లాంచ్ వెహికల్ చేపట్టి మూడేళ్లలోనే పూర్తి చేసినట్లుగా పవన్ కుమార్ చందన చెప్పారు ."భవిష్యత్తులో ప్రతి నెలా ఒక లాంచ్ వెహికల్ తయారు చేసి అందుబాటులోకి తీసుకురావాలనేది మా లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023లో ఇండియన్ స్పేస్ పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వేతర సంస్థలు కూడా అంతరిక్ష సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ పాలసీ ఎంతో కీలకంగా మారిందని ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ చెప్పారు."స్పేస్ పాలసీ స్కైరూట్ వంటి ఎన్నో సంస్థలకు మరింత చేయూతనిచ్చింది" అని ఆయన అన్నారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్ స్పేస్) నిబంధనలకు లోబడి ప్రైవేటు సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. మూడేళ్ల కిందట ఇన్ స్పేస్ ప్రారంభించడం వెనుక ఉద్దేశం.. ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవకాశం కల్పించాలన్నదే అని ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చెప్పారు. విక్రమ్ -2 లాంచ్ వెహికల్‌ను 2026లో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా భరత్ కుమార్ డాకా చెప్పారు. కంపెనీ చెబుతున్న వివరాల ప్రకారం, విక్రమ్-2 లాంచ్ వెహికల్ 900 కిలోల పేలోడ్ సామర్థ్యంతో తయారు చేస్తున్నట్లుగా ఉంది. ఇందుకు అడ్వాన్స్‌డ్ క్రయోజెనిక్ ఇంజిన్ తయారు చేస్తున్నట్లగా చెబుతోంది. భవిష్యత్తులో రీ యూజబుల్ లాంచ్ వెహికల్స్(రాకెట్స్) తయారు చేయాలనే ఆలోచన ఉన్నట్లుగా పవన్ చెప్పారు. ప్రపంచ దేశాలకు శాటిలైట్స్ లాంచ్ చేయడానికి రాకెట్ల అవసరం చాలా ఉందని, ఆ ఆలోచనతోనే లాంచ్ వెహికల్స్ తయారీకి స్కైరూట్ నిర్ణయించిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు రాకెట్ తయారీ కంపెనీలు పెద్దయెత్తున వస్తున్నాయి. అమెరికాలో స్పేస్-ఎక్స్ సహా వివిధ సంస్థలున్నాయి. రాకెట్స్ తయారు చేస్తున్నాయి. భారత్‌లో లాంచ్ వెహికల్స్‌ను ప్రైవేటు కంపెనీలు తీసుకురావడం కీలక మలుపుకానుంది. 2015 నుంచి 2024 మధ్య 393 విదేశీ, మూడు స్వదేశీ కమర్షియల్ శాటిలైట్స్‌ను ఇస్రో ప్రయోగించింది. దీని ద్వారా 439 మిలియన్ యూఎస్ డాలర్ల ఆదాయం సమకూరింది. భారత స్పేస్ రంగంలో 2024లో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్డీఐ) అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ఇప్పటికే స్పేస్ టెక్నాలజీలో 300కుపైగా స్టారప్‌లు పనిచేస్తున్నాయని పవన్ గోయెంకా చెప్పారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ డేటా ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 నాటికి 376 స్టార్టప్‌లు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి. ఒకే ఒక్క స్టార్టప్ ఉండగా , 2024 నాటికి 200 కంపెనీలు వచ్చాయని నిరుడు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రకటించింది. గ్లోబల్ స్పేస్ ఇండస్ట్రీలో భారత్ వాటా 2021లో రెండు శాతం (8.4 యూఎస్ బిలియన్ డాలర్లు)గా ఉంది. 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఎగుమతులు 11 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీల రాక అంతరిక్ష రంగాన్ని కచ్చితంగా సరికొత్త దిశగా తీసుకెళుతుందని సోమనాథ్ చెప్పారు.

# పోలీసుల బంపర్ ఆఫర్‌కు నో..

## బయటకొచ్చి మరో ఐ బొమ్మ పెడతానన్న రవి.




**హైదరాబాద్, డిసెంబర్ 4( వెలుతురు):**
సినీ పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.. కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. రవి నుంచి కీలక సమాచారం సేకరించారు. ఐ బొమ్మ సినీ పైరసీని రవి ఒక్కడే చేశాడని నిర్ధారించుకున్న పోలీసులు..పైరసీ ద్వారా సంపాదించిన మొత్తంలో 30 కోట్లకు సంబంధించిన బ్యాంకు లావాదేవీ వివరాలను సేకరించారు. అంతేకాకుండా.. పైరసీ కేసు దర్యాప్తులో పోలీసులు మరింత లోతుగా వెళ్తున్నారు.. ఇంత పెద్ద వలయాన్ని నిర్వహించిన రవిపై పోలీసులు ఇప్పటివరకు రెండు విడతల్లో ఎనిమిది రోజులపాటు కస్టడీ తీసుకుని విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే ఆ విచారణలో బయటకు వచ్చిన కొన్ని కీలక సమాచారాలతో కేసు కొత్త మలుపు తిరిగింది. అందుకే తాజాగా పోలీసులు మరోసారి నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. మొత్తం మూడు వేర్వేరు కేసుల్లో పీటీ వారెంట్ మీద ఇప్పటికే రవిని కోర్టు ఎదుట హాజరుపరచిన సైబర్ క్రైమ్ అధికారులు.. ఇప్పుడు ఈ మూడు కేసులన్నింటికీ ఐదు రోజులపాటు కస్టడీ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుల్లో ఉన్న డిజిటల్ సాక్ష్యాలు, లావాదేవీల రూట్లు, రవి ఇచ్చిన సమాధానాల్లోని లూప్‌హోల్స్ దృష్ట్యా మరింత లోతైన దర్యాప్తు అవసరమని పోలీసులు కోర్టులో వాదించనున్నట్టు తెలిసింది. రవిపై ఇప్పటికే రెండుసార్లు విచారణ జరిగినప్పటికీ, అతను చెప్పిన కొన్ని విషయాలు తాజాగా బయటపడిన వివరాలతో అసలు సరిపోవడం లేదని అధికారులు భావిస్తున్నారు. పైరసీ నెట్‌వర్క్‌ను ఏ విధంగా నడిపాడు? ఎంతమంది మధ్యవర్తుల ద్వారా డబ్బులు చలామణి అయ్యాయి? వేరే దేశాల్లో ఉన్న సర్వర్లతో సంబంధం ఉందా? ఈ విషయాలన్నింటికి పూర్తి క్లారిటీ రావాలంటే మరోసారి కస్టడీ తప్పదని పోలీసులు అంటున్నారు. సైబర్ క్రైమ్ అధికారులు విచారణలో ఒక ఇన్‌ట్రెస్టింగ్ ప్రశ్న వేసినట్టు సమాచారం.. "సైబర్ క్రైమ్ విభాగంలో మంచి శాలరీతో ఉద్యోగం చేస్తావా?" అని పోలీసులు రవిని అడిగారు.. దీనికి రవి ఒప్పుకోలేదు. అతను జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కరేబీయన్ దీవుల్లో రెస్టారెంట్ పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్టు చెప్పినట్లు తెలుస్తోంది.. ఇకపై నేరాలకు, పైరసీకీ దూరంగా సక్రమ మార్గంలో జీవించాలని అనుకుంటున్నట్టు తెలిపాడని పేర్కొంటున్నారు.. రెస్టారెంట్ కు ఏం పేరు పెడతావని.. ప్రశ్నించగా.. ఐబొమ్మ పేరు పెడతానని సమాధానం ఇచ్చినట్లు పేర్కొంటున్నారు. "తప్పు చేశానని ఒప్పుకున్నాను.. ఇకపై ఎన్నడూ పైరసీ చేయను" అని రవి కొంత సాఫ్ట్ మోడ్‌లో స వ‌మా ధా న వి ం చ్చి న ట్ట సమాచారం..రవిని వివిధ కోణాల్లో పరీక్షించేందుకు మూడోసారి కస్టడీ అవసరం అని పోలీసులు భావించారు పైరసీ నెట్‌వర్క్‌లో ఇంకా బయటకు రాని వ్యక్తులు ఉన్నారు. రవి ఇచ్చిన డేటాను క్రాస్ చెక్ చేయడానికి మరోసారి అతని విచారణ అవసరమని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అనుమానాస్పద ట్రాన్సాక్షన్లు, అంతర్జాతీయ లింకులు, %వూచీ% నెట్‌వర్క్‌లో సాగిన కమ్యూనికేషన్ .. ఇవన్నీ రవిని ఎదిరించి అడగాల్సిన ప్రశ్నలే అని తెలుస్తోంది. మరోవైపు రవి తరఫు న్యాయవాదులు పూర్తిగా వేరే కోణంలో వాదిస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు విచారణ జరిగిందని, అప్పటికే పోలీసులు తమకు కావలసిన సమాచారాన్ని తీసుకున్నారని, ఇక మళ్లీ కస్టడీ అవసరం లేదని వాదిస్తున్నారు. రవికి నిర్దోషిత్వ అవకాశాలు ఉన్నాయని, మరింతగా కస్టడీ ఇవ్వడం చట్టవిరుద్ధమని వాదన సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రవి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు కాసేపట్లో తీర్పు చెప్పబోతోంది. బెయిల్ రాకపోతే పోలీసులు కోరిన మూడో విడత కస్టడీకి మార్గం సుగమం అవుతుంది. బెయిల్ మంజూరు అయితే పరిస్థితి పూర్తిగా మారిపోతుందని పేర్కొంటున్నారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే పదవి ఖాయం

**హైదరాబాద్, డిసెంబర్ 4( వెలుతురు):**
డీసీసీల నియామకం అయిపోయింది. పార్టీ పదవులు ఒక్కొక్కటిగా భర్తీ అయిపోతున్నాయ్. ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే మిగిలాయి. హెవీ కాంపిటీషన్ ఉండటంతో..వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. ఆల్ ఆఫ్ సడెన్ గా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన హింట్ తో రేసు మొదలైందట. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం లాబీయింగ్ స్టార్ట్ చేశారట లీడర్లు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు? ఛాన్స్ దక్కె నేతలెవరు?తెలంగాణ కాంగ్రెస్ లో మరోసారి పదవుల పందేరం మొదలైంది. వరుసగా ఒక్కొక్కటిగా పార్టీ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది ఏఐసీసీ. ఈ మధ్య కాలంలో వైస్ ప్రెసిడెంట్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ, జనరల్ సెక్రటరీలు..లేటెస్ట్ గా డీసీసీ డీసీసీ ప్రెసిడెంట్లను నియమించారు. ఇక ఫైనల్ గా మిగిలింది ఒక్క వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే. ఈ కీలకమైన పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉంది. కీలకమైన నేతల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. అయితే గాంధీభవన్ లో జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం నేతలు మరోసారి లాబీయింగ్ స్టార్ట్ చేశారట. కాంగ్రెస్ పార్టీలో పీసీసీ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు అత్యంత కీలకమైనది. ఈ పోస్టులో గతంలో పని చేసిన వారందరూ ఇప్పుడు కీలకమైన పోస్టుల్లో ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ లోకి రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేసిన వారే. ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కూడా లాస్ట్ టర్మ్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీలకమైన నేతలే పని చేయడంతో ఇప్పుడు ఈ పోస్ట్ కు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ సారి వర్కింగ్ ప్రెసిడెంట్లను సామాజిక వర్గాల వారీగా కీలకమైన వ్యక్తులకు ఛాన్స్ ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం సామాజికవర్గాల వారీగా ఈసారి ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోందట. ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కరికి ఛాన్స్ ఉండటంతో..పోటీలో మాత్రం చాలా మంది క్యూలో ఉన్నారట. రెడ్డి సామాజికవర్గం నుంచి పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,



రోహిన్ రెడ్డితో పాటు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా రేసులో ఉన్నారట. నాయిని రాజేందర్ రెడ్డికి వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చినా..ఆయన ఆ పోస్టును తీసుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఇక ఎంపీ చామల అయితే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఫైనల్ గా రోహిన్ రెడ్డికి అవకాశం ఇస్తారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక బీసీ సామాజికవర్గం నుంచి టీఎస్ఎండీసీ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం ప్రయత్నిస్తున్నారట. ఎస్సీ సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లాబీయింగ్ చేస్తున్నారట. ఎస్టీ సామాజికవర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్ రేసులో ఉన్నారని అంటున్నారు. ఎంపీ బలరాం నాయక్ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేసినా..వర్క్ ఔట్ కాలేదని..దాంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. ఇక ఫైనల్ గా మైనారిటీ కోటాలో ఫిరోజ్ ఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఖమ్మం మాజీ డీసీసీ అధ్యక్షుడు జావిద్ రేసులో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ కీలకమైన పోస్టు ఎవరెవరికి దక్కుతుందనేది చూడాలి.

# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

## స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి–ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.




# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

## పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ –రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్–రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.



# మనశంకరవరప్రసాద్ నుంచి మరో పాట

## 8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# ఇళయారాజాతో 50 లక్షలతో మైత్రీ

మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన 'డ్యూడ్' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




MYTHRI MOVIE MAKERS

# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

## నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.



# హలో జపాన్ తగ్గేది లే... పుష్ప 2


**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 4 :** ఐ కెన్ స్టార్ అల్లు అర్జున్ రష్మిక మందాన జంటగా సుకుమార్ తెరకెక్కించిన ఈ చిత్రం పుష్ప రెండు భాగాలుగా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ కు జాతీయ పురస్కారం కూడా దక్కింది. ఇప్పుడు ఈ చిత్రం జపాన్లో కూడా సంచనాలు సృష్టించడానికి రెడీ అవుతుంది. పుష్ప 2 మూవీ జపాన్ లో విడుదల కానుంది అని చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికీ అధికారికంగా మేకర్స్ ప్రకటన చేశారు. హీరోతోపాటు దర్శకుడు హీరోయిన్ కూడా జపాన్ వెళ్లి సినిమాను ప్రమోట్ చేసే అవకాశం ఉందని తెలిసింది. " హల్లో జపాన్.... ఇప్పుడు వైల్డ్ ఫైర్ గ్లోబల్ స్థాయిలో రాబోతుంది. పుష్ప వచ్చే ఏడాది జనవరి 16 జపాన్ సినీ లవర్స్ ముందుకు రానుంది రెడీగా ఉన్నారా " అంటూ ఎక్స్ పోస్ట్ పెట్టింది హీరోయిన్ రష్మిక మందాన సాంకేతిక అంశాల విషయానికొస్తే క్యూబా బ్రోజెక్ సినిమాటోగ్రఫీని, దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్, సి ఎస్ సామ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. శ్రీకాంత్ విస్సా డైలాగ్స్ అందించారు. ఈ చిత్రం డిసెంబర్ 5 వ తేదీ 2024 సంవత్సరంలో రిలీజ్ అయి, బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది.




# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

## నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు

ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.



## సత్యసాయి ప్రశాంతి నిలయంలో వందేభారత్ స్టాప్

**- జనవరి 2నుంచి స్టాప్ అమలు చేస్తూ రైల్వేశాఖ ప్రకటన**



**అనంతపురం,డిసెంబర్ 4( వెలుతురు):** కలబురగి–బెంగళూరు–కలబురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లోనూ నిలపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలును జనవరి 2వ తేదీ నుంచి ఎస్ఎస్‌పీఎన్ స్టేషన్‌లో రెండు నిమిషాలసేపు స్టాపింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఈ రైలు వేళలను కూడా సవరించినట్లు తెలిపారు. కలబురగి–బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (నం. 22231) ఉదయం 5–15 గంటలకు కలబురగిలో బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరుకు చేరేది. ఇకపై ఈ రైలు ఉదయం 6–10 గంటలకు బయలుదేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22232) బెంగళూరులో 15 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, మునుపటి సమయంలోనే గమ్యస్థానానికి చేరుతుందన్నారు. ఇదేవిధంగా యశ్వంతపూర్–మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్ (నం. 17212) బెంగళూరులో జనవరి 1 నుంచి మధ్యాహ్నం 1–15 గంటలకు కాకుండా 12–45 గంటలకే బయలుదేరుతుందన్నారు. కానీ గమ్యస్థానానికి యథా ప్రకారంగానే చేరుతుందన్నారు. బెంగళూరు–భువనేశ్వర్ మధ్య నడిచే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (నం. 18464)ను గిద్దలూరు స్టేషన్ నుంచి డోన్ స్టేషన్ వరకూ సమయాలను మార్పుచేసినట్లు తెలియజేశారు. ముంబై–కోయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్ (నం. 11013) జనవరి 1 నుంచి ధర్మవరం నుంచి ధర్మపురం స్టేషన్ వరకూ వేళలను స్వల్పంగా మార్పుచేసినట్లు వివరించారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అవినీతిపై స్పందించాలి

**- పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చించాలి**

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు డిమాండ్**




**విశాఖపట్టణం,డిసెంబర్ 4( వెలుతురు):**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ఉక్కు శాఖ మంత్రి స్పందించాలని, ఈ అవినీతి వ్యవహారంపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో చర్చించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ కు నాసిరకం ముడి సరుకు సరఫరా చేశారని, ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో స్టీల్ ఎ÷–లాంట్ సిఎండి గా వ్యవహరిస్తున్న అధికారి పాత్ర ఉందని ఆరోపించారు. స్టీల్ ఎ÷–లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేశారని, ఇందువల్ల కర్మాగారానికి నష్టాలు వస్తున్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్టీల్ కర్మాగారాలకు సొంత గనులు ఉన్నాయన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ కు సొంత గనులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.ఈ ఏడాది జూన్ వరకు స్టీల్ ఎ÷–లాంట్ కు లాభాలు వచ్చాయన్నారు. ఆ తర్వాత నష్టాలు రావడానికి కారణం సిఎండి వ్యవహార శైలి అని విమర్శించారు. కేంద్ర స్టీల్ శాఖ మంత్రి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ ను సందర్శించాలని, నిజా నిజాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ఉత్పత్తికి కార్మికుల జీతాలకు లింకు పెడుతూ ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్ ఎ÷–లాంట్ లో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. స్టీల్ ఎ÷–లాంట్ ను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే వైఖరిని కొనసాగిస్తే స్టీల్ ఎ÷–లాంట్ ను రక్షించుకోవడానికి రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. జగ్గు నాయుడు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, ఉపాధ్యక్షులు పి.మణి,కె.ఎం కుమార మంగళం, ఎం.సుబ్బారావు,కోశాధికారి ఎస్. జ్యోతీశ్వరరావు, కార్యదర్శులు పి. వెంకటరావు,ఆర్.లక్ష్మణ్ మూర్తి, పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం, వెండి ధరల్లో దూకుడు

**- గరిష్టస్థాయికి చేరుకున్న ధరల పెరుగుదల**

**- బంగారంతో పోటీ పడుతున్న వెండి ధరలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్4( వెలుతురు):**

దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు. వచ్చే ఏడాది కూడా గోల్డ్ రేట్స్‌లో జోరు కొనసాగుతుందని గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ తాజా నివేదికలో తేలింది. కేంద్ర బ్యాంకులు భారీగా పసిడి కొనుగోళ్లకు దిగడం, నెమ్మదిస్తున్న అమెరికా ఆర్థిక వృద్ధి, బలహీనపడుతున్న డాలర్ వంటివి పుత్తడికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇక అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా కొత్త వ్యక్తిని ఎంపిక చేస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో వడ్డీ రేట్ కోతపై ఆశలు మరింత పెరిగాయి. ఫలితంగా బంగారం ధరలు మరింత ఎగబాకాయి. ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల నుంచి డిమాండ్ విపరీతంగా ఉండటం, సరఫరాలో తగ్గుదల వెరసి వెండి ధర ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకేలా చేశాయి. గతేడాదితో ధరలతో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఇప్పటివరకూ సుమారు 101 శాతం మేర పెరిగింది.

# అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

**- 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు**

**- యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ**



**పల్నాడు, డిసెంబర్ 4( వెలుతురు):** అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని.. ఇక్కడ కూడా ఏడాది కాలంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భూ సమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

**- మరింతగా రూపాయి పతనం**

**- రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక**



**ముంబై డిసెంబర్ 4( వెలుతురు):** భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది. తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 90.43కి చేరింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ట స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్–అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది.క్రితం సెషన్‌లో రూపాయి విలువ 90.15 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్షీణత మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70–91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండ టంతో, డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. మరోవైపు, నేటి ట్రేడింగ్‌లో స్టాక్‌మార్కెట్ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సూచీలు స్తబ్దుగా కదలాడుతున్నాయి. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ స్వల్పంగా 33 పాయింట్ల లాభంతో 85,140 వద్ద, నిఫ్టీ 6 పాయింట్ల లాభంతో 25,992 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

**- భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు**

**- ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4( వెలుతురు):**

భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com